

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

2వ పేజీలో...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 25, నవంబర్ 2025 | 16 పేజీలు



## మహిళా సంఘాలకు.. వడ్డీలేని రుణాలు

చీరల పంపిణీ స్కాలర్షిప్‌లు పీఎంఏవైపై కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం

ఖమ్మం, నవంబర్ 24, ప్రభాతవార్త

నవంబర్ 25న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు, స్కాలర్షిప్ లు, పీఎంఏవై పై సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల నాణ్యత పట్ల మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి చీరలు చేరే విధంగా సమన్వయంతో పని చేసిన కలెక్టర్లు, ఇతర సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు

2వ పేజీలో...



## రెవెన్యూ రికార్డులను చిత్తు కాగితాలు చేశారు

ముత్యాలమ్మ నగర్‌ను ముంచేశారు

మణుగూరు మనుగడను దెబ్బతీశారు

కొనే వరకు వెంటపడ్డారు.. కొన్న తరువాత ముఖం చాటేస్తున్నారు

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త,నవంబర్24

రెవిన్యూ రికార్డుల విలువలకు వలువలు విప్పి నడి బజారులో నగ్నంగా నిలబెట్టి ప్రభుత్వ భూముని అడ్డగోలుగా అమ్మేశారు... అవినీతి కి పర్యాయ పదం గా వర్ధిలుతున్న రెవిన్యూ శాఖను మరింత దిగజార్చి అభివృద్ధి చెందుతున్న మణుగూరు మనుగడ పై భూ మాఫియా పంజా విసిరిన ఓ అధికారి పలువురు జీవితాల్లో చీకట్లు నింపారు. ఓ పదిమంది దళారులను ఏర్పాటు చేసుకొని సదరు రెవిన్యూ బాస్ 18 నెలల పాటు అప్రతిహతంగా కొనసాగించిన భూ రికార్డుల విధ్వంసానికి ఏజన్సీ చట్టం కూడా అవాక్కయింది అని చెప్పవచ్చు. ప్రభుత్వ భూములుగా గుర్తించబడిన అనేక భూములకు యజమానులను సృష్టించి దోపిడి కి కొత్త నిర్వచనం అందించిన సదరు అధికారి మణుగూరు నుంచి బదిలీ అయి 6నెలలు దాటుతున్నా ఇంకా ఆయన అనుచరుల ఆగడాలకు అడ్డగోలుగా

2వ పేజీలో...

## సమిష్టి కృషి ఫలితం జాతీయ అవార్డు



కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త:

జిల్లా నీటి సంరక్షణలో సాధించిన విశిష్ట విజయాలకు గానం ప్రతిష్ఠాత్మక 'జల్ సంచయ్-జన్ భాగీదారీ' జాతీయస్థాయిలో మూడో జోన్‌కు చెందిన కేటగిరీ-3లో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించడం, విశిష్ట ఫలితానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రూ.25 లక్షల నగదు బహుమతిని ప్రకటించిన సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ

2వ పేజీలో...



మధిర నవంబర్ 24 ప్రభాతవార్త

మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడి భార్య నుండి లంచం తీసుకుంటూ ఉండగా మధిర సహాయ కార్మిక శాఖ అధికారి కోర్నే చందర్ ను ఏసీబీ అధికారులు సోమవారం పట్టుకున్నారు. సోమవారం ఉదయం నుండి మధిర పట్టణంలో ఏసీబీ డిఎస్పి వై రమేష్ నేతృత్వంలో సిబ్బంది కాపు వేసింది.

2వ పేజీలో...

## ఏసీబీ వలలో సహాయ కార్మిక శాఖ అధికారి

రూ 15వేలు లంచం తీసుకుంటూ ఉండగా పట్టుకున్న ఎసిబి

ఇందుకు సంబంధించి ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధిర సహాయ లేబర్ అధికారి పరిధిలో 2024 లో సహజ మరణం

## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

(మొదటి పేజీ తరువాయి..)

తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రంగా మరో విడత వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం నవంబర్ 25న చేపట్టాలని, శాసనసభ్యులకు కలెక్టర్లు వెంటనే సమాచారం అందించాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మండల మహిళా సమాఖ్యలను, గ్రామ మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. వడ్డీ లేని రుణాలకు సంబంధించిన నిధులు ఈరోజు విడుదల చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని అన్నారు. ..సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ 3వ విడత క్రింద మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం వారీగా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పంపిణీ చేయాలని అన్నారు. వడ్డీ లేని రుణాల కార్యక్రమం పకడ్బందీగా అమలు అవుతుందనే సందేశం మహిళలకు వెళ్ళేలా నవంబర్ 25న మంగళవారం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు ఒక్కోచోట వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ 9, 10వ తరగతి విద్యార్థులకు అందించడం జరుగుతుందని, దీనికి విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిర్మించి పంపిణీ చేయకుండా పెండింగ్ ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంబంధించి పీఎంఏవై అర్బన్ నుంచి నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, కేంద్రం నుంచి నిధులు రావాలంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు చేరుకున్న ఇందిరమ్మ చీరలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలందరికీ పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ప్లానింగ్ తో వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, హౌసింగ్ పిడి శ్రీనివాస్, మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ రికార్డులను చిత్తు కాగితాలు చేసేశారు

(మొదటి పేజీ తరువాయి..)

సాగిపోతున్నాయ్..ఇప్పటికి ఆయన కనుసన్నల్లో కొనసాగుతున్న అక్రమ భూ అమ్మకాలు ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు పెద్ద అడ్డంకులు సృష్టిస్తున్నాయి. ఏజన్సీ లో గిరిజనేతరులు ఎలా ఉంటారు...?ఇక్కడ భూములు కొనడం చట్టం ఒప్పుకోదు కదా?మీరు కొన్న భూమి ప్రభుత్వానిది...మీరు అనుభ విస్తున్న భూమి ప్రభుత్వానిది అంటూ చట్టాల పేరుతో బెదిరించి ప్రజా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన ఆ అధికారి ప్రభుత్వ భూమి పేరిట బోర్డులు పెట్టి పాలకులను తప్పుదోవ పట్టించాడు. ప్రభుత్వ భూముల పరి రక్షణ అంటూ వందలాది మంది పట్టా రైతులను, ప్రయివేటు వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేసి బోర్డులు పెట్టి స్వాధీనం చేసుకున్నట్లు నమ్మించిన సదరు అధికారి ప్రస్తుత అధికారులకు ఆ భూములు ఎక్కడున్నాయో తెలియకుండా చేసేసి తన అనుచరులకు భూములు అప్పగించినట్లు గా తెలుస్తుంది. పాలకులకు ఆ భూముల వివరాలు చెప్పలేక ,ప్రభుత్వ అవసరాలకు పాలకులు అడిగిన భూముల రికార్డులకు సమాధానం చెప్పలేక ప్రస్తుత అధికారులు నానా గడ్డి కరుస్తున్నారు. అధికారం పేరిట , ఈ ప్రాంత చట్టాలను అపహాస్యం చేస్తూ తన ధన దాహానికి అనేక మందిని బలి చేసిన ఆ అధికారి ఇప్పటి అధికారులకు దమ్ముంటే నా అవినీతిని అడ్డుకోండి అంటూ సవాల్ విసురుతున్నారు. ప్రభుత్వ భూమి అంటూ వెలసిన ప్రతి బోర్డుకు తానే బలైనట్లుగా రికార్డులు తయారు చేసుకోవడంతో సదరు భూముల హక్కులు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా మారి పోయాయి. ఇంత చేసి సొంత ఇంటి కోసం ఎన్నో కలలు కంటున్న పలువురిని నమ్మించి, ధైర్యంగా మా భూమి కొనుక్కోండి మా వెనుక రెవిన్యూ శాఖ మొత్తం మోకరిల్లి ఉందని మోసం చేసి అమ్మిన భూములు ఇప్పటికి వారికి దక్కడం లేదు . సమితిసింగారం రెవిన్యూ గ్రామంలో విశాల విస్తీర్ణం కలిగిన సర్వే నంబర్ 314 లో సదరు అవినీతి అధికారి సృష్టించిన దొంగ రికార్డుల తో ఆయన అనుచర బృందం అనేక మందిని ఇప్పటికే నిలువునా ముంచేసింది. వారి వద్ద ఉన్న 4ఎకరాల 6 గుంటల భూమి చూపించి ఇప్పటికే 6 ఎకరాలకు డబ్బులు దోచి..ఆశ చావక మరి కొంతమంది తో బేరాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ముత్యాలమ్మ నగర్ పంచాయితీ భవన నిర్మాణం కొనసాగుతున్న ప్రాంతం 2016 నుంచి పలువురు భూ వ్యాపారులను లక్షాధికారులను చేయగా సుమారు 5 గురు తహశీల్దార్లు,అప్పటి జెసి లు బిటిపిఎస్ భూ నిర్వాసితుల కాలనీ కి అప్పగిస్తున్నట్లు ఉన్న రికార్డులు వెలికి తీయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఏసీబీ వలలో సహాయ కార్మిక శాఖ అధికారి

(మొదటి పేజీ తరువాయి..)



పొందిన భవన నిర్మాణ కార్మికునికి సంబంధించి ప్రభుత్వం ద్వారా అందే (నాచురల్ డెత్ క్లైమ్) రూ.1.30 లక్షలఆర్థిక సహాయాన్ని ఇప్పించేందుకు రూ 30వేలు లంచంగా అధికారి చందర్ డిమాండ్ చేసినట్లు తెలిపారు. మరణించిన కార్మికుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గడిచిన నాలుగు రోజులుగా తమదైన విధానంలో సంప్రదింపులు చేసిన క్రమంలో తాను డిమాండ్ చేసిన మొత్తం నుండి రూ.15వేలు ఇస్తే క్లైమ్ చేయిస్తానని అధికారి పేర్కొన్నట్లు డిఎస్పి తెలిపారు. సోమవారం సదరు మొత్తం ఇస్తామని బాధితురాలు అధికారి చందర్ కు తెలపడంతో వాటిని తీసుకునేందుకు పట్టణంలోని ఒక టీ దుకాణం వద్దకు రావడం, రూ. 15వేలు రూపాయలను తీసుకొని తన బ్యాగులో పెట్టుకుంటున్న క్రమంలో తాము పట్టుకోవడం జరిగిందని ఎసిబి డిఎస్పి వెల్లడించారు. ఇతనిపై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పరుచనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఏ ప్రభుత్వ అధికారైన వారు చేయవలసిన పనికి లంచం అడిగితే తమకు 1064 టోల్ ఫ్రీ నెంబర్ ను ఫోన్ చేసిన మాచారం అందించాలని ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగు తుందని డి.ఎస్.పి తెలిపారు. ఏసీబీకి ఫిర్యాదు చేస్తే తమ పనులు ఆగిపోతాయన్న ఆందోళన అవ సరం లేదని, చట్టబద్దంగా ప్రభుత్వ కార్యా యాలలో పనుల విషయంలో ఎటువంటి సమస్య ఉండదని, ఏసీబీ ఇందుకు పూర్తి సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు.

### ఈ అధికారి పై ఆరోపణలు ఎన్నో

మధిర సహాయ కార్మిక శాఖ అధికారిగా పనిచేస్తున్న కోర్నే చందర్ విధి నిర్వహణ తీరు పై పలు ఆక్షేపణలు ఉన్నాయి. విధి నిర్వహణకు హాజరుకాకపోగా, సహజ మరణాలు ప్రమాదవ శాత్తు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సంబంధించి ప్రభుత్వం అందించే ఆర్థిక సహకారం క్లైమ్లను చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వాడని పలువురు ఫిర్యాదులు చేయడం గమనార్హం. ఇతను కార్యాలయంలో కలవడమే ఒక కల గా ఉండేదని, దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి కనీస సమాచారం కూడా లభించని పరిస్థితి ఈ కార్యాలయంలో కొనసాగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈయన బాధితులకు అందుబాటులో ఉండకపోగా, క్లైయిమ్ లు పూర్తిచేసేందుకు పరోక్షంగా కార్యాలయంలోని సహాయకుల ద్వారా సమాచారం అందించే వాడని ఇతనిపై ఆరోపణలు ఉన్నాయి. తిలాపాపం తలపిడికెడు అన్నట్లు ఈయన చేసిన ప్రతి వ్యవహారంలో కార్యాలయంలోని వారికి ప్రత్యక్ష పరోక్ష సంబంధాలు ఉండడం పై పలువురు బాధితులు ఫిర్యాదు చేయడం గమనార్హం.

## సమిష్టి కృషి ఫలితం జాతీయ అవార్డు

(మొదటి పేజీ తరువాయి..)

నాగలక్ష్మి, సెంట్రల్ వాటర్ బోర్డ్ కమిషన్ మెంబర్ పృధ్విరాజ్ కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నీటి సంరక్షణకు చేపట్టిన ప్రతి కార్యక్రమం అధికారుల నిబద్ధత, గ్రామస్థాయి వర్గాల ప్రాముఖ్యతతో విజయవంతమైందని పేర్కొన్నారు. శ్రమయతే జయతే అనే నానుడికి నిజమైన ప్రతిరూపంగా భద్రాద్రి కొత్తగూడెం నిలిచిందని, జిల్లా సాధించిన చిత్రాలు,గణాంకాలు జాతీయ స్థాయి వేదికపై చూసినప్పుడు గర్వ భావన కలుగుతోందని అన్నారు. మొదట తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతలు ఎలా త్రవ్వాలన్న దానిపై పరిశీలన జరిపి ఎంపీడీవోలు ప్రతిపాదించిన మోడల్‌ను అమలులోకి తీసుకువచ్చామని, తరువాత ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ వర్కర్ల తో ప్రత్యక్షంగా పాల్గొనడంతో త్రవ్వకాలలో ఎదురయ్యే సమస్యలను గుర్తించగలిగామని తెలిపారు. పనికి కావాల్సిన చిన్న పరికరాలు కూడా అందుబాటులో లేకపోవడంతో "పలుగు పార" పరికరాలను జిల్లావ్యాప్తంగా పంపిణీ చేసి కూలీలకు సహాయంగా నిలిచామన్నారు. పంచాయతీ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లతో ప్రారంభమైన ఒక ఉద్యమం లా అన్ని శాఖల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా విస్తరించి, జాతీయస్థాయిలో జిల్లాకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందించిందని చెప్పారు. అవార్డు సాధించడం ముఖ్య లక్ష్యం కాదని, భూగర్భ జలాల పరిరక్షణ, వ్యవసాయానికి నీటి అందుబాటును పెంచడం, వర్షపు నీరు భూమిలో చేరేలా చేయడం అసలు ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.25 లక్షల బహుమతిని కూలీలకు త్రవ్వకాల భారాన్ని తగ్గించే యంత్ర పరికరాల కొనుగోళ్లకు వినియోగించాలన్న సూచన చేశారు. అలాగే జిల్లాలో ఇప్పటికే తవ్విన ఇంకుడు గుంతలను శుభ్రపరిచే కార్యక్రమాలు ప్రారంభించాలని, బయోచార్, ఫామ్ పొండ్ల నిర్మాణం ద్వారా నేల సారాన్ని కాపాడి భూభాగ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లావ్యాప్తంగా సూచనలు జారీ చేశారని తెలిపారు. బయో చార్ తయారీ మరియు ఫామ్ పాండ్ తవ్వకం ద్వారా మట్టిని కాపాడాలని దాని ద్వారా రైతులు అభివృద్ధి చెందుతారని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం చివరగా జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా అధికారులకు,ఎంపీడీవోలు, పంచాయతీ సిబ్బంది, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, వైద్యశాఖ, ఇరిగేషన్ మరియు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గారు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. నీటి సంరక్షణ ఉద్యమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఈ ఉత్సాహం, ఈ కృషి అదే విధంగా కొనసాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నవంబర్ 24, ప్రభాతవార్త



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి, గుదిమల్ల గ్రామ ప్రజలు ఇటీవల ఏదులాపురం మున్సిపాలిటీలో తమ గ్రామాలను విలీనం చేశారని, తమ గ్రామాలలో అత్యధికంగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉంటారని, ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలపై దుష్పరిణామాలు ఎదురవుతున్నాయని, దానిని రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన బోక్యా తులిష్య తనకు గ్రామంలో ఉన్న 23 గుంటల భూమి డంపింగ్ యార్డ్ క్రింద పోయిన దానికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ డివిజన్ కలెక్టర్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఎ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## 50 కేజీల గంజాయి స్వాధీనం. ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ఖమ్మం నగరంలో పోలీసులు తనిఖీల నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి బ్యాగులతో సంచరిస్తూ సోమవారం పట్టుబడ్డారు. ఖమ్మం వన్ టౌన్ సిఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.సోమవారం ఉదయం ఖమ్మం వన్ టౌన్ ఎస్సై మోలానా మరియు సిబ్బంది వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా, ఉదయం 8 గంటల సమయంలో ఖమ్మం రైల్వే స్టేషన్ ఆవరణలో ఆటో స్టాండ్ వెనకాల ఇద్దరు వ్యక్తులు రెండు సూపర్ బ్యాగులతో అనుమానాస్పదంగా కనబడుతూ పోలీసులను చూసి పారి పోవుటకు ప్రయత్నించగా, పోలీసులు వారిని పట్టుకుని విచారించగా వారు గంజాయి వ్యాపారం చేస్తున్నామని అంగీకరించినారు. వీరిద్దరూ గంజాయిని ఒరిస్సాలోని సందీప్ కుమార్ బుయ వద్ద తక్కువ ధరకు కొని ట్రైన్ మార్గం ద్వారా ప్రయాణించి పూణేలో నివాసముండే అతుల్ సదాశివ్ అవాడ్ కి ఎక్కువ ధరకు అమ్ముకొని లాభాలు గడిస్తున్నారు. వీరు ఆదివారం రెండు సూపర్ బ్యాగులలో 50 కేజీల గంజాయిని తీసుకొని పలాస వద్ద కోణార్క్ ట్రైన్ ఎక్కి పూణే వెళ్తుండగా, ఖమ్మం సమీపంలో రైల్వే పోలీస్ వారు అనుమానంతో వీరు ప్రయాణిస్తున్న ట్రైన్ భోగిలను తనిఖీ చేస్తుండగా పట్టుబడతామేమో అనే భయంతో వీరిద్దరూ ఖమ్మంలో రెండు సూపర్ బ్యాగులలో గల గంజాయిని తీసుకొని ట్రైన్ దిగినారని,వీరి వద్ద నుండి రెండు సూపర్ బ్యాగు లలో కలిపి మొత్తం 25 బ్రౌన్ కలర్ కలిగిన ప్యాకెట్లను పంచనామా నిర్వహించి స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. స్వాధీనపరచుకున్న 25 ప్యాకెట్ల లో గల గంజాయి బరువు 50.137 కేజీలు, ఉంటుందని వాటి విలువ సుమారు 25,06,850/ ఉంటుందని తెలిపారు పుష్కర్ పరిచ్ఛ అనే ముద్దాయిపై 2023 వ సంవత్సరంలో నెలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ వారు ఇతని వద్ద గంజాయిని సీజ్ చేసి ఇతన్ని జైలుకు పంపినారు. అరెస్టు చేసిన ఇద్దరు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచయడం జరుగుతుంది. మొత్తం నలుగురు మీద కేసు నమోదు చేయగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం అయిందని తెలిపారు. నిందితులు ఒడిస్సా రాష్ట్రం, గణపతి జిల్లాకు చెందిపుష్కర్ పరిచ్ఛ అలియాస్ రాహుల్,సంతోష్ పైకా,సంజిత్ కుమార్ బుయ, మహారాష్ట్ర పూణేకి చెందిఅతుల్ సదాశివ్ అవాడ్ లు ఉన్నారన్నారు.

## మాత్రలు మింగి యువతి మృతి

కారేపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:

తలనొప్పి కోసం వాడుతున్న మాత్రలు అధికంగా మింగి అవి వికటించి యువతి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం కైజెత్రాంతండాలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. కైజెత్రాంతండాకు చెందిన ఇస్లావత్ జ్యోతిక(20) కొంతకాలంగా తలనొప్పి తో బాధపడుతుంది. మూడు రోజుల క్రితం తలనొప్పి అధికంగా రావటంతో దానికి వాడుతున్న మాత్రాలను అధికంగా వేసుకుంది. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు అమెను ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలి పెద్దనాన్న దాస్ పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై కైబెరు గోపి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో రైతులంతా పాల్గొనండి

కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:



కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, పాత లింగాల,కొమ్మినేపల్లి రైతు వేదికల లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు.వరి విత్తనాల పంపిణీ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ స్కీమ్ ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ చేతుల మీదుగా పంపిణీ,నూతన విత్తన చట్టం అమలువిధి విధా నాలపై అవగాహన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ద్వారా కొనసాగుతుందన్నారు.వరి,పత్తి పంటల కోతల అనంతరం అవ శేషాల నిర్మూలన యాజమాన్య పద్ధతుల ను శాస్త్రవేత్తలు వివరిస్తారని తెలిపారు. రైతులు,అభ్యుదయ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా రైతులకు అవగాహన



తల్లాడ, నవంబర్ 24, ప్రభాతవార్త

తల్లాడ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మిట్టపల్లి, నూతనకల్ గ్రామాలలో సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి. తాజుద్దీన్ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా నేల ఆరోగ్యం, ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావాలను కలిగిస్తుందన్నారు. పంట కాడలను కాల్చడం ద్వారా నేల నాణ్యత దెబ్బతినడంతో పాటు పంట దిగుబడి తగ్గుతుందని, పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, కీటకాలు, వ్యాధులు పెరుగుదలకు కారణమవుతుందని అన్నారు. పంట అవశేషాలు తగలబెట్టకుండా వరి పల్లును శ్రేడర్ / హ్యాపీ సీడర్ ద్వారా గ్రైండ్ చేసి నేలలో కలపవచ్చన్నారు. పంట అవశేషాలను కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్‌గా తయారు చేసుకోవచ్చన్నారు. పశువుల ఆహారంగా వినియోగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి త్రివేణి పాల్గొన్నారు.

## మౌంట్ ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ఆరాధన



తల్లాడ, నవంబర్ 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో గల మౌంట్ ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు సాగాయి. సోమవారంతో చర్చి 21 సంవత్సరాల వసంతాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ విశ్వాసులు, పెద్దలు ఆరాధనలో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జి. దేవ సహాయం, దైవ సేవకురాలు దేవకరణ, ప్రేమ్‌కుమార్, సంయుక్త, స్నేహిత్, ఎస్తేరమ్మ, శారమ్మ, షారోను, సువార్తమ్మ, మరియమ్మ, వజ్రమ్మ, కుమారి, ప్రమీలమ్మ, చిన్న మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జేమ్స్ మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళులు

తల్లాడ, నవంబర్ 24, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొత్త వెంకటగిరికి చెందిన కురువెళ్ళ జేమ్స్ (65) మృతిచెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. జేమ్స్ మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ మండల ఎస్సీ విభాగానికి ఉ పా ధ. ్య క్ ు ల ు గా వ్యవహరిస్తున్నారు. ఈ మేరకు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా, తల్లాడ పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పలువురు నివాళులు...

కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురువేళ్ళ జేమ్స్ మరణ వార్త తెలియగానే కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, దీవెల కృష్ణయ్య, ప్రకాశరావు, దీవెల సత్యనారాయణ, దీవెల వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా గ్రావెల్ మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



అక్రమంగా గ్రావెల్ మట్టి, ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలో అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు భారీగా పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భద్రాచలం పట్టణ శివారులో అక్రమంగా గోదావరి గర్భం నుంచి ఇసుకను తోడుతున్నారనే సమాచారంతో ఇటీవల ట్రెంచ్ కొట్టడం జరిగిందని, అదేవిధంగా అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని రవాణా చేస్తున్నారని సమాచారం అందడంతో ట్రాక్టర్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. కావున అక్రమంగా మట్టిని, ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పోక్సో కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాల జైలు

కొత్తగూడెం లీగల్, నవంబర్ 24 ప్రభాతవార్త:

పోక్సో కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 1,000 రూపాయల జరిమానాను విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (పోక్సో స్పెషల్ జడ్జి,అదనపు ఇంచార్జి) ఎస్. సరిత సోమవారం తీర్పును వెలువరించారు. బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ కు చెందిన మైనర్ అమ్మాయిపై అదే గ్రామానికి చెందిన కల్తీ వెంకటేశ్వర్లు అను వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడినట్లు 2020 డిసెంబర్ 12వ తేదీన ఫిర్యాదు అందుకున్న బూర్గంపాడు స్టేషన్ హౌస్ అధికారి బి.బాలకృష్ణ కేసు నమోదు చేశారు. ఇట్టి కేసులో విచారణాధికారిగా అప్పటి సబ్ డివిజన్ పోలీస్ అధికారి కేఆర్కే ప్రసాదరావు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు.కోర్టులో మొత్తం 10 మంది సాక్షులను విచారించిన పిదప నిందితుడు కల్తీ వెంకటేశ్వర్లుపై నేరం రుజువు కాగా ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు.జరిమానా చెల్లించని యెడల మూడు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవిడి లక్ష్మీ ృ,కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి.రాఘవయ్య,లైజన్ అధికారి ఎస్.వీరభద్రం, కోర్టు డ్యూటీ అధికారి మహమ్మద్ అక్రమ్ లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

దుమ్ముగూడెం ప్రభాత వార్త :



రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ, ఒక యువకుడు మృతి చెందిన సంఘటనలు దుమ్ముగూడెం మండలంలో చోటుచేసుకున్నాయి. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. ఆదివారం సాయంత్రం దుమ్ముగూడెం మండలం భైరాగులపాడు గ్రామానికి చెందిన కొప్పుల రాజేశ్వరి (40) రోడ్డు దాటుతుండగా చిన్న నల్లబెల్లి గ్రామానికి చెందిన పూసం రాజేష్ అజాగ్రతతో, మోటార్ సైకిల్ ను వేగంగా తోలుతూ రాజేశ్వరిను ఢీ కొట్టడంతో తీవ్రగాయాలపాలయ్యారు. దీనితో చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతిచెందారు. అదేవిదంగా సోమవారం మధ్యాహ్నం దుమ్ముగూడెం మండలం నందులచెలక గ్రామానికి చెందిన సోయం రాజాబాబు (26) లక్ష్మీ ృనగరంలోని ఎస్బిఐ బ్యాంకు వ్యవహారాల నిమిత్తం వెళ్తుండగా బురవేముల గ్రామ సమీపంలోని తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు వెంటనే రాజబాబును దుమ్ముగూడెం పిహెచ్ ఇక తరలించగా పరీక్షి ంచిన వైద్యులు అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. ఈ మేరకు ఇరువురి మృతి ఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటప్పయ్య తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ప్రణతి

**- అభినందించిన ఎంఈఓ రమ**




**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ప్రణతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని లో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయి కి ఎంపికైంది. మండలస్థాయిలో ఎస్ జీఎఫ్ అండర్14 బాలికల వాలీబాల్ పోటీలు ఆగస్టులో భద్రాచలంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఎంపికైన ప్రణతి ఇదే నెల చివరిలో భద్రాచలంలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. ఈ ఏడాది సెప్టెంబరు నెలలో కొత్తగూడెంలో జరిగిన జిల్లాస్థాయి వాలీ బాల్ పోటీల్లో ఎంపికై సత్తా చాటింది. రాష్ట్ర స్థాయి లో ఎంపికైన ప్రణిత ని మండల విద్య శాఖాధికారి టీ. రమ, పి. డి. సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.




# భద్రాద్రి జిల్లాకు వరించిన సిల్వర్, కంచు పతకాలు


**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రం వరంగల్ లో జరిగిన స్టేట్ లెవెల్ 11 వ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ /2025 క్రీడా విభాగం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 4 మెడల్ ( 2 సిల్వర్ ), 2 (కంచు) రావడం జరిగింది. జిల్లాలోని దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న పొడకలపల్లి ఆశ్రిత్ దివాకర్ కు సిల్వర్ మెడల్ వరించింది. ఈ మెడల్ ను క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్. నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ చైతన్య, టీం మేనేజర్, విజయ్ కుమార్, పిల్లలు జి.సేతు చంద్ర, రిషి కేశవ రెడ్డి, వినయ్ సాయి తరుణ్, క్రీడలలో రాణించినందులకు ప్యారిసిపికేషన్ సర్టిఫికెట్ లను అందుకున్నారు. మెడల్ తో పాటు క్రీడలలో రాణించిన విద్యార్థులకు పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కోటేశ్వరీ, ఎం ఈ ఓ , పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు అభినందించారు.



# కనకదుర్గమ్మ వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**- నేడు విశేష కార్యక్రమాలు**





**సారపాక ప్రభాతవార్త :** బూర్గంపాడు మండలం సారపాక లోని గాంధీ నగర్ లో గల శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు త్రయోవింశతి (23వ ) వార్షికోత్సవ మహోత్సవాల సందర్భంగా సోమవారం విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. సోమవారం ఉదయం 6 గంటలకు మంగళవాయిద్యములు, ఉదయం 8 గంటలకు అమ్మవారికి సహస్ర లక్షి ్మకమలాలతో(తామరపుష్పాలతో) సహస్ర నామార్చన,అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 06. 30గంటలకు దేవాలయ ప్రాంగణములో మహిళా భక్తులచే దీపాలంకరణ మహోత్సవం, తీర్థ ప్రసాద వితరణ వంటి క్రతువులు జరిగాయి. అదేవిధంగా మంగళవారం ఉదయం 6 గంటలకు అమ్మవారికి నిత్య పూజా కార్యక్రమములు,సాయంత్రం 6 గంటలకుశ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామివారి మహా పడిపూజ భజన కార్యక్రమం,అనంతరం స్వాములకు అల్పాహార వితరణ జరుగునని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయ సేవా సమితి సభ్యులు తెలియజేశారు. కావున భక్తులందరూ పాల్గొని శ్రీ కనకదుర్గ అమ్మవారి, శ్రీ అయ్యప్పస్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.అమ్మవారి దేవాలయంలో వార్షిక మహోత్సవాలలో జరిగే పూజ కార్యక్రమాలు కొత్తగూడెంకు చెందిన కటకం హరిప్రవీణ్ శర్మచే నిర్వహించబడునని తెలియజేశారు.

# సీసీ రోడ్డు నిర్మించాలని వినతి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** సోంపల్లి గ్రామంలో తమ వీధిలో సీసీ రోడ్డు నిర్మించాలని సిపిఐ నాయకులు బర్ల వెంకటేశ్వర్లు వినుపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకు సోంపల్లి గ్రామంలో సోమవారం వినతిపత్రం అందించారు. తక్షణమేస్పందించిన వాయం పంచాయతీరాజ్ శాఖ ఏఈ చారిని పిలిచి ఎస్టిమేషన్ వేయాలని ఆదేశించారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు గ్రామస్తులు పలు సమస్యలపై వినతులు అందించారు. ఎంపీడీవో జములా రెడ్డిని పిలిచి ఎంక్వయిరీ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఓ వికలాంగుడు తనకు వీల్ చైర్ అందించినందుకు కృతజ్ఞతతో ఎమ్మెల్యే పాయంను శాలువాతో సత్కరించేందుకు ప్రయత్నించగా ఆ శాలువాను వికలాంగునికి అందించి భరోసా అందించారు.



# ఏకలవ్య విద్యాలయాల్లో ఖాళీ పోస్టుల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం

**- ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త :**



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ప్రస్తుతం నడవబడుచున్న తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల / కళాశాల( ఈ ఎం ఆర్ ఎస్)లో ఖాళీ ఉన్న వివిధ పోస్టులలో నియమకం పొందుటకు తగు అర్హతలు కలిగిన అభ్యర్థుల నుండి భోదన మరియు బోదనేతర ఖాళీ పోస్టుల కొరకై కేవలం గిరిజన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భోదన, బోధనేతర సిబ్బందిని తాత్కాలిక ఉద్యోగులు(ఔట్ సోర్సి ంగ్ ప్రాతిపదికన)గా ఉద్యోగ నియామకం చేయటం జరుగుతుందని,భోదన సిబ్బందిగా పని చేయుటకు అభ్యర్థుల యొక్క విద్యార్హతలలో పొందిన మార్కుల ఆధారంగా మరియు డెమో ద్వారా ఎంపిక చేయబడునని, భోధనేతర సిబ్బందిగా పనిచేయుటకు గిరిజన అభ్యర్థుల యొక్క విద్యార్హతల మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడునని ఆయన అన్నారు.భోదన, బోధనేతర సిబ్బంది పోస్టుల యొక్క విద్యార్హతలు మరియు ఖాళీల వివరములకు వస్తే టిజిటి ఇంగ్లీష్1అని, ఈ పోస్ట్ కొరకు ఏదైనా యూనివర్సిటీ నుండి 50 శాతం మార్కులతో సంబంధిత డిగ్రీ పూర్తిచేసి వుండవలెనని, మరియు తీ.న్టి పూర్తిచేసి, సిటెట్ పేపర్ -2 పాస్ లేదా తెలంగాణ టెట్ పాస్ అయి వుండి సిబిఎస్ఈ ఇంగ్లీషు మీడియంలో బోధన ప్రావీణ్యత కలిగి వుండవలెనని తెలిపారు.2. లైబ్రేరియన్ 01అని, ఈ పోస్ట్ కొరకు సంబంధిత డిగ్రీ బి ఎల్ ఐ ఎస్ తో పాటు ఎం. ఎల్. ఐ.ఎస్ కూడా పూర్తిచేసి యుండవలెనని తెలియజేశారు. 3. సెక్యూరిటీ గార్డ్ పురుషులు (24) పోస్టులు అని, ఇందు కొరకు పదవతరగతి పూర్తి చేసి యుండవలెనని,(ఎక్స్. సర్వీస్ మెన్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని),4.ల్యాబ్ అటెండెంట్ 01 అని, ఈ పోస్ట్ కొరకు 10వ తరగతి ఉత్తీర్ణతతో పాటు గుర్తింపు పొందిన బోర్డు/సంస్థ నుండి ల్యాబ్రేటర్ టెక్నిక్‌లో సర్టిఫికేట్/డిప్లొమాతో సాధించియుండవలెనని లేదాగుర్తింపు పొందిన బోర్డు/విశ్వవిద్యాలయం నుండి సైన్స్ స్ట్రీమ్‌తో ఇంటర్ పూర్తి చేసి యుండవలెనని తెలిపారు.5.మెస్ హేల్పర్‌పురుషులు12 పోస్టులు, స్త్రీలు06 పోస్టులు కలవని, ఈ పోస్టు కొరకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించియుండవలెనని,6.వంట మనిషి(కుక్) పురుషులు02 పోస్టులు అని,10వ తరగతి ఉత్తీర్ణత సాధించియుండవలెనని మరియు వంట చేసినట్లు 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, 7 .స్వీపర్/హౌస్ కీపింగ్‌పురుషులు08స్త్రీలు 03పోస్టులు10వ తరగతి ఉత్తీర్ణత సాధించియుండవలెనని, 8.గార్డినర్02 పోస్టులు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించియుండవలెనని ఆయన అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 25 నుంచి వచ్చే నెల డిసెంబర్ 10వ తేదీలోగా దగ్గరలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలలో తమ ధరఖాస్తులను సమర్పించవలెను మరియు టీజీ టి డబ్ల్యూ ఆర్ ఎస్ (జి), భద్రాచలం నందు కూడా సమర్పించవచ్చునని,అలాగానే ధరఖాస్తు ఫారంలు(ఉచిత రుసుంతో) కూడా పైన తెలిపిన సంబంధిత సంస్థలోనే మాత్రమే అందుబాటులో ఉండునని,సంబంధిత వివరాల కొరకు ఈ కింది తెలిపిన చరవాణి నెంబర్ ల ద్వారా సంబంధిత ప్రిన్సిపల్ లను సంప్రదించవచ్చునని తెలియజేశారు.గండుగులపల్లి 9614390733, పాల్వంచ 8777795179, గుండాల 8896574291,టేకులపల్లి 8447080760,దుమ్ముగూడెం 9411083600,చర్ల 7895253577,ములకలపల్లి 9467215038,సింగరేణి 8896507158,టీజీ టి డబ్ల్యూ ఆర్ ఎస్ (జి), భద్రాచలం 7893456472, అభ్యర్థులు తమ ధరఖాస్తులను కార్యాలయ పనివేళలో మాత్రమే స్వీకరించబడునని, ఏదైనా సమాచారం కొరకు సంప్రదించవలసిన ఆర్సీ కార్యాలయ పర్యవేక్షకులు(సూపరింటెండెంట్)పోన్ నెంబర్ 9000309979ను సంప్రదించాలని తెలియజేశారు.

# శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతతకు వ్యాయామం దోహదం

**- భద్రాచలంలో ఓపెన్ జిమ్ ప్రారంభం**

**- ప్రారంభించిన ఎమ్మెల్యే డా. తెల్లం, ఐటిడిఎ పిఓ రాహుల్**

**భద్రాచలం,ప్రభాతవార్త :**



ప్రతిరోజు దైనందన కార్యక్రమాలలో భాగంగా ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ప్రజలు వివిధ పనులు చేసుకుంటూ శారీరకంగా మానసికంగా అలసిపోయి ఉన్న శరీరాన్ని, మనసును ప్రశాంతత చేకూర్చడానికి ఓపెన్ జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఉదయం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం మరియు ఎంపీడీవో ఆఫీస్ వెనుక ఉన్న ప్రకృతి వనంలో ఓపెన్ జిమ్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులకు, విద్యార్థులకు, ప్రజలకు, వ్యాపారస్తులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేసుకోవడం వలన శరీరానికి మనసుకు మెదడుకు ప్రశాంతత చేకూర్చడానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రజలు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని వారు సూచించారు. అలాగే ప్రతిరోజు తీసుకునే ఆహార నియమాలలో కూడా ప్రత్యేక శ్రద్ధ చూపి సమతుల్య ఆహారము తీసుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు అనేవి దరిచేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మరియు ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలోని ప్రధాన రహదారి ధ్వంసం చేస్తుంటే చూస్తూ ఊరుకోం

- ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా
- ప్రజల పక్షాన అభివృద్ధి చేసే వరకు పోరాటం చేస్తూనే ఉంటాం..
- టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

సోమవారం మండలంలోని పర్ణశాల వద్ద ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు ఇసుక లారీల దిగ్బంధం చేపట్టగా ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని ప్రసంగిం చారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ... నిత్యం వేలాది లారీలతో భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం నుండి కోట్లాది రూపాయల ఇసుకను దోపిడీ చేస్తూ కనీసం ప్రధాన రహదారి ధ్వంసమై,దుమ్ము ధూళితో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్న,ప్రమాదాలు జరిగి ఎంతోమంది మృత్యువు పాలవుతున్న పాలక ప్రభుత్వం,మంత్రులు,స్థానిక ఎమ్మెల్యే కనీసం పట్టించుకునే పాపాన పోవడం లేదని,దోచుకోవడం,దాచుకోవడమే తప్ప ప్రజా సంక్షేమం అభివృద్ధి ఆలోచనే లేకుండా పోయారని దుయ్యబట్టారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగే వరకు,ప్రధాన రహదారి నిర్మాణం పూర్తి చేసేంత వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.అబద్ధపు వాగ్దానాలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ పాలకులకు స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పడం ఖాయమన్నారు.అభివృద్ధి చేస్తానని చెప్పి పార్టీ మారిన ఎమ్మెల్యే తన వ్యక్తిగత అభివృద్ధి తప్ప,ప్రజల బాధలు కానీ,రోడ్ల దుస్థితి కానీ కనిపించడం లేదని,తనను గెలిపించిన ప్రజలను వదిలి ఓడించడానికి ప్రయత్నించిన వాళ్ళతో జతగట్టి దోచుకుంటున్నాడని విమర్శించారు.గత కెసిఆర్ పాలనలో అభివృద్ధికి నిధులు వరదలా వచ్చేవని,రేవంత్ రెడ్డి పాలనలో నిధుల, అభివృద్ధి అడ్రస్ లేకుండా పోయాయని,ఈ పోరాటం ప్రారంభం మాత్రమే అని భవిష్యత్ లో వేలాదిమంది తో జిల్లా రోడ్లన్నీ అభివృద్ధి చేసేంతవరకు దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.ఈ దిగ్బంధం కార్యక్రమం లో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇసుక లారీలను మాత్ర మే నిలిపివేసి నిరసన తెలిపారు.ఈకార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జి మానే.రామకృష్ణ, డివిజన్ నాయకులు సాగి శ్రీనివాసరాజు, చర్ల, దుమ్ముగూడెం భద్రాచలం మండల కన్వీనర్ లు కణితి రాముడు, దొడ్డి.తాతారావు, కో.కన్వీనర్ లు ఎండీ జానీ పాషా,ఐనవోలు పవన్ కుమార్,రేపక పూర్ణ చందర్ రావు,మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ ,నాయకులు జోగా వెంకటరమణ,కొత్తూరు సీతారామారావు,బొల్లి వెంకట్రావు,భూక్యా చందు, సోడి జ్యోతి, మధుకూరి కీర్తి,దామర్ల శ్రీనివాసరావు, కొత్త మల్లేశ్వరావు, కణితి లక్ష్మణుడు, వాగే వెంకటేశ్వరరావు,గోసంగి కిరణ్,సరియం సీతారామ్, సోయం నరసింహారావు, వాగే కిట్టు, తంతరపల్లి వెంకటేశ్వరావు, అపన్న సుధాకర్, కొప్పుల సాగర్,, జిలకర గంగరాజు,కాటిబోయిన శ్రీను, కుంజా ప్రసాద్, కుమారీకుంట సూర్య, బానోత్ నాగేశ్వరావు,కొండ్రు నర్సింహారావు, మడకం భూపతిరావు, సోయం కృష్ణబాబు,తదితరులు పాల్గొన్నారు.


# ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తి చేయండి

- మంత్రితో ప్రారంభం చేయిద్దాం
- సోంపల్లిలోని పైలట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు
- పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, నవంబర్ 25, ప్రభాతవార్త:



సోంపల్లిలో పైలట్ ప్రాజెక్ట కింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు తొందరగా పూర్తి అయ్యేలా చూడాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డితో ప్రారంభం చేద్దామని త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ ఏఈ చారిని ఆదేశించారు. మండల పరిధిలోని సోంపల్లి గ్రామపంచాయతీ నూతన కార్యాలయం శంకుస్థాపనకు మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భూమి పూజ నిర్వహించి గడ్డపారతో మట్టిని తవ్వారు కార్యదర్శి వెంకటేశ్వర్లు పారతో



మట్టిని తీశారు. పంచాయతీ కార్యాలయాన్ని మార్చి నెలలోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అంతకుముందు అంజనాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అదనంగా బోనస్ కూడా చెల్లిస్తుందని కూడా చెల్లిస్తుందని రైతులకు తెలియజేశారు. అనంతరం జింకల గూడెంలో ఐటిసిభ పిఎస్సీడీసీఎస్ఆర్ నిధుల ద్వారా నిర్మించనున్న నూతన బస్ షెల్టర్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం చారపాక లోని కలువు సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి. వ్యవసాయ శాఖ ఏడి తాతారావు,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు, తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, పంచాయతీరాజ్ శాఖ చారి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షులు బర్ల నాగమణి, మురళీకృష్ణ నాయక్, హుస్సేన్, గాంధీ, భజన ప్రసాద్, దాసరి సాంబ,స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కల్లూరు ఏసీపీని కలిసిన బిజెపి నేతలు..

సత్తుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త :

కల్లూరు ఏసీపీగా నూతనంగా విధుల్లో జాయిన్ అయినా వసుంధర యాదవ ఐపీఎస్ ను సత్తుపల్లిలోని ఆమె కార్యాలయంలో సోమవారం బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ నాయుడు రాఘవరావు, ఆ పార్టీ నాయకులు పలువురు కలిసిన వారిలో ఉన్నారు.



# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం...

- గార్లపాడు ఇందిరమ్మ చీరలు పంపిణీలో ఏపీఎం

**బోనకల్, ప్రభాతవార్త :** మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఐకెపి ఎపిఎం కొట్టే వెంకటేశ్వరావు తెలిపారు మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమము నిర్వహించారు గ్రామ మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు.ఈ సందర్భంగా ఏటీఎం వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రజాపాలన లో మహిళల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఇందిరమ్మ డెయిరీ, వడ్డీ లేని రుణాలు



వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబనను కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏ కేతినేని ఉమా, నరసింహారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త కార్మిక కోడ్‌లను రద్దు చెయ్యాలి...

- సత్తుపల్లి సింగరేణి గనులలో ఏఐటీయూసీ నిరసనలు

సత్తుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త కార్మిక కోడ్లను రద్దు చేయాలని, రద్దుచేసిన 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘం సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలోసత్తుపల్లి ఏరియా గనులలో సోమవారం నిరసనలు తెలుపారు. రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘం సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ అధ్యక్షతన సత్తుపల్లి ఏరియా గనులు, డిపార్ట్మెంట్లలో నిరసనలు తెలుపుతూ మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరంజేవిఆర్ ఓసీ లో పిట్ కార్యదర్శి గోదాల నరసింహారావు ఏరియా వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్య ప్రకాష్, కిష్టారం ఓసి లో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ భరణి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మోహన మురళి ,జేవిఆర్ సిహెచ్ పి నందు పిట్ సెక్రెటరీ దేవవరపు ప్రసాద్ , బ్రాంచ్ కౌన్సిల్ సభ్యులు సుశీల్ కుమార్ శ్రీహరి ఓవర్మెన్ మైన్స్ సేఫ్టీ కమిటీ సభ్యులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొని మెమోరాండం ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక కొత్త కోడ్ లు కార్మిక హక్కులను కాలరాస్తూ కేవలం పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రోత్సహించడానికే అని విమర్శించారు. వెంటనే వాటినిఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కోడ్లు కార్మికులపై తీవ్రమైన దాడి అని ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే, రాబోయే రోజుల్లో దశలవారీగా ఉద్యమాలు, దేశవ్యాప్తంగా సమ్మెలు, ధర్నాలు, ముట్టడులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అలాగే, అన్ని యూనియన్లు, అన్ని వర్గాల కార్మికులు ఐక్యంగా ముందుకు వచ్చి పోరాటానికి సిద్ధమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# గంగారంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ....

- వెయ్యి మంది మహిళలకు చీరలు పంచిన చిట్టినాయన...

సత్తుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త :

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల సూచనలు మేరకు గ్రామకాంగ్రెస్ ప్రముఖులు మాజీ మండల వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) చేతుల మీదుగా ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. గ్రామంలోని స్వర్గీయ సాకలి ఐలమ్మ భవనం వద్ద సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరు కాగా చీరలను చిట్టి నాయన అందజేశారు. ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో పలు రకాల సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఈ సందర్భంగా చిట్టి నాయన మహిళలకు వివరించారు. దాదాపు వెయ్యి మంది మహిళలకు ఇద్దరమ్మా చీరలను పంపిణీ చేయడంతో మహిళల్లో ఆనంద భాష్పాలు వెల్లువిరిసాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, జల్లిపల్లి వాసుదేవరావు, కోటమర్తి జోహార్ లాల్, ఎస్కే సుభాని, మొగిలిచర్ల భాస్కరరావు, కోట శ్రీను, పలువురు కాంగ్రెస్ ప్రముఖులు గ్రామ పెద్దలు హాజరైన వారిలో ఉన్నారు.



# బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేయండి..

## - ప్రజా కవి చుక్క రామ నరసయ్య

**పాల్వంచ టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త:**

మరికొద్ది రోజులలో పాల్వంచలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రావ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా కవి చుక్క రామ నరసయ్య పిలుపునిచ్చారు. సోమవారం పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ విగ్రహావిష్కరణ రాష్ట్రంలోనే కనివిని ఎరుగని రీతిలో జరిగే చారిత్రాత్మక కార్యక్రమమని వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రజాసంఘాలకు చెందిన నాయకులు, కళాకారులు, కవులు పాల్గొనే ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా సుమారు 200 మంది డప్పు కళాకారులు





పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఆయన స్వర్గీయ కవి అందెశ్రీని స్మరించుకుంటూ మోనం పాటించి నివాళులర్పించారు. చివరగా కార్యక్రమ కమిటీ సభ్యులు రామ నరసయ్యను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బాబు జగ్జీవన్ రావ్ సేవాసమితి అధ్యక్షులు దండోరా శ్రీను, గౌరవాధ్యక్షులు కాల్వ భాస్కరరావు, కొత్తపల్లి సోమయ్య, గౌరవ సలహాదారులు కాల్వ ప్రకాష్ రావు, ముళ్ళపాటి రాజేందర్ కుమార్, గొడ్ల మోహన్రావు, శ్రీరాములు, దేవిలాల్ నాయక్, ఆదాం, మధు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటాలి...

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**పాల్వంచ టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025 ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలు అట్టహాసంగా ముగిశాయి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్వంచ నవభారత పబ్లిక్ స్కూల్ 8వ తరగతి విద్యార్థిని పెంబుల రోడా గ్రేస్ తన ప్రతిభతో మెరిసి, యూ 19 ఓపెన్ సైట్ కేటగిరీలో రజత పతకాన్ని సాధించారు. ఈ విజయంతో ఆమె 2026 జనవరి 5 నుండి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరగనున్న జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు అర్హత సాధించింది. ఇదే సమయంలో విద్యా రంగంలో కూడా తన ప్రతిభను చాటుకుంటూ ఇటీవల సికింద్రాబాద్‌లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ లో ప్రథమ స్థానాన్ని గెలుచుకుని, రానున్న జనవరిలో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనడానికి ఎంపిక అయింది. ఈ సందర్భంగా విజేత ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారే ఆదినారాయణ, జిల్లా యువజన క్రీడల అధికారి పరందామ రెడ్డి, డిస్ట్రిక్ట్ ఎస్జిఎఫ్ సెక్రటరీ నరేష్, స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్, రైఫిల్ షూటింగ్ కోచ్ నబీ తదితరులు అభినందించారు.

# దళారీల బారిన పడకూడదు...

## - రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త:**

రైతులు దళారీల బారిన పడకుండా సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి శివారు గ్రామమైన పేటచెరువు గ్రామంలో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్వాల ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యానికి క్వింటాకు




ఏ గ్రేడు 2389 రూపాయలు, సాధారణ ధాన్యం 2369 రూపాయలు మద్దతు ధర ఇస్తున్న దన్నారు తెలంగాణ ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కనగాల నారాయణరావు, జరబన సీతారాం బాబు,సీఈవో ప్రసాద్, రైతులు కొండం వెంకన్న, లోగాని రామారావు, వజీర్, వాడే రాములు తదితరులు పాల్గొన్నారు.

# సుభాని కార్టూన్‌కు కలెక్టర్ ప్రశంస..

**పాల్వంచ టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త:**

విజయవాడలో మల్లెతీగ మాసపత్రిక ఆధ్వర్యంలో ఈ నెల 22,23 తేదీలలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లీక్ జాతీయ సాంస్కృతిక ఉస్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాల్లో కార్టూన్ల ప్రదర్శన చోటు చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 275 కార్టూన్లు ప్రదర్శనకు వచ్చాయి వీటిలో బహుమతి పొందిన కార్టూనిస్టులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ ్మ షా బహుమతులు అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి పాల్వంచ సీనియర్ కార్టూనిస్ట్ షేక్ సుభాని కూడా పాల్గొన్నారు. సుభాని గీసిన కార్టూన్ ని ఎన్టీఆర్ జిలా కలెక్టర్ లక్ష్మీ ్మషా ప్రశంసిస్తూ సుభాని ని శాలువతో సన్మానించి మెమోంటో సర్టిఫికెట్ అందించారు. ఈ






కార్యక్రమంలో విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం లకు చెందిన కార్టూనిస్ట్ లు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకిస్తూ నేడు నల్ల బ్యాడ్జీలతో నిరసన

## - ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

**రుద్రంపూర్, నవంబర్ 24 ప్రభాతవార్త:**



29 చట్టాలను తొలగించి 4 చట్టాలను చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకిస్తూ రేపు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపాలని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున రుద్రంపూర్ నందు ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రజాక్ మాట్లాడుతూ... భారత పారిశ్రామిక రంగాన్ని దేశ విదేశీ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడి శక్తులకు ఎదురులేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు చట్ట స్వభావం లేని నల్ల చట్టాలను సింగరేణి కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తూ రేపు మైన్స్ ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్న ప్రతి ఉద్యోగి ఈ కుట్రకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నీరస తెలపాలని ఐఎన్ టియుసి,ఏఐటీయూసీ, సిఐటియు, టీబీజీకేఎస్, అన్ని సంఘాల నాయకులకు పిలుపునివ్వడం జరిగింది, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు,ఈ యొక్క నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు,చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్,ట్రెజరర్ భీముడు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ బ్రాంచ్ కమిటీ మెంబర్స్ సకినాల సమ్మయ్య,పొన్నెశ శ్రీనివాస్,యం.కొమురయ్య, కాసర్ల సమ్మయ్య, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష,ఈ.మోహన్ రెడ్డి, కె. నటరాజ్,డి.శంకర్ బాబు, మల్లికార్జున రావు, భాను కమల్, భరత్, నాయకులు రాజశేఖర్, కొలుగురు శ్రీనివాస్, కే.కుమార్, మంగ.రమేష్, కొప్పుల కుమార్, కిరణ్, నాగుల శంకర్, డి శ్రీనివాస్, కుమారస్వామి, రంగినేని వెంకటేశ్వరరావు, గుత్తుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# మాలముల ప్రాంతాల అభివృద్ధే ఎమ్మెల్యే లక్ష్యం

## - సిసి రోడ్డు పనులను ప్రారంభించిన భీమనబోయిన రాంబాబు

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త:**

మారుమూల ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయడమే ఏకక లక్ష ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పనిచేస్తున్నారని సిపిఐ గరీబీపేట శాఖ సెక్రెటరీ భీమనబోయిన రాంబాబు అన్నారు. సోమవారం సుజాతనగర్ మండల పరిధిలోని గరీబ్ పేట పంచాయతీ లక్ష్మీ ్మపురంతండా గ్రామంలో సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు. నిరంతరం నిరుపేదల శ్రేయస్సు కోసం పాటుపడుతూ ప్రజలు తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించి ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా





మాటకు కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే సాంబశివరావు అని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ్మపురంతండా గ్రామ పెద్దలు భూక్యా శ్రీనివాస్, వాంకుడోత్ రూప్లా, లకావత్ రమేష్, భానోత్ రమేష్, లకావత్ రాధా, వాంకుడోత్ బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోండి

**చుంచుపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను సద్వినియేగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొంది ఆర్థికంగా అభివృద్ధి చేందాలని సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు అన్నారు. కొత్తగూడెం సొసైటీ అధ్వర్యంలో ఏఎంసి కొత్తగూడెం నందు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను ఆయన సందర్శించటం జరిగినది. ఈ సందర్బంగ ఏఎంసి కొత్తగూడెం నకు మొక్కజొన్న తీసుకొచ్చిన రైతులతో మాట్లడతూ... మొక్కజొన్న ను దళారులు రూ 1700 లకు కొనుగోలు చేస్తూన్నారని కాని మొక్కజొన్నకు ప్రభుత్వ మద్దతు ధర రూ 2400 గా ఉన్నదని, కావున రైతులందరు



కొత్తగూడెం సొసైటీ ద్వార నడుస్తూన్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను సద్వినియేగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొంది ఆర్థికంగా అభివృద్ధి చేందాలని అన్నారు, రైతులను ఇబ్బంది పెట్టకుండా మొక్కజొన్న కొనుగోలు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారిచేసినారు.


# దేశంలో దమ్మున్న ప్రభుత్వం కేరళ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ దద్దమ్మ ప్రభుత్వం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

**బోనకల్, ప్రభాతవార్త:** దేశంలో దమ్మున్న ప్రభుత్వం కేరళ కాగా దద్దమ్మ ప్రభుత్వం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మల్లు భట్టి విక్రమార్క కు రాష్ట్రస్థాయిలో పెద్ద పదవిలో ఉన్నారని, కానీ బుద్ధులు మాత్రం చిల్లర బుద్ధులని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఘాటుగా విమర్శించారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు దారగాని ఏడుకొండలు సమస్మరణ సభ కందికొండ శ్రీనివాస్ రావు అధ్యక్షతన సోమవారం జరిగింది. తొలుత దారగాని ఏడుకొండలు చిత్రపటానికి పోతినేని సుదర్శన్ రావు సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిల్లారు సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ దారగాని ఏడుకొండలు మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ప్రధానంగా ముష్టికుంట గ్రామానికి తీరని లోటు అన్నారు. గ్రామంలో దారుగాని ఏడుకొండలు ఓ బలమైన నాయకుడు అన్నారు. కుటుంబం మొత్తం సిపిఎం లోనే కొనసాగుతూ అందరికీ ఆదర్శవంతంగా నిలిచాడు అన్నారు. అనారోగ్య సమస్య తలెత్తినప్పుడు కుటుంబం ఎన్ని లక్షల ఖర్చు చేసి ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేసిన పరిస్థితి విషమించి ఏడుకొండలు మృతి చెందటం బాధాకరమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుందన్నారు. ప్రపంచంలో చైనా పేదరికం లేని దేశం కాగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో నిరుపేదలు లేని రాష్ట్రముగా నిలిచిందన్నారు. బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి అమలు చేయడం లేదన్నారు. తమ సమస్యల పరిష్కారం చేయాలని ఆందోళన చేస్తున్న రైతుల ప్రాణాలను బలిగొన్న పెద్ద బకాసురుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని ఘాటుగా విమర్శించారు. మనదేశంలో పత్తి అత్యధికంగా దిగుబడి అవుతుందని, కానీ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి తలవంచి అమెరికా నుంచి పత్తి దిగుబడి చేసుకుంటున్నారని విమర్శించారు. దీనివలన దేశ రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. మనదేశంలో సరాసరి ఎకరానికి 15 క్వింటాల పత్తి దిగుబడి అవుతుండగా చైనాలో 29 క్వింటాల దిగుబడి అవుతుంది అన్నారు. అమెరికా నుంచి మన దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువులపై గతంలో 11 శాతం సుంకం ఉండేదని, కానీ ట్రంప్ ఆదేశాలకు తలవగ్గి నరేంద్ర మోడీ



సుంకం పూర్తిగా తొలగించారని విమర్శించారు. మనదేశంలో పంటలపై పరిశోధనలు చేయకుండా ఆవు మూత్రం తాగితే జబ్బులు ఎలా తగ్గుతాయో అనే పరిశోధన చేస్తున్నారని విమర్శించారు. బిజెపి పరిపాలనలో సంవత్సరానికి 1,474 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. దేశంలో మార్కెట్ లు లేకుండా కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అన్నారు. కాంట్రాక్ట్, కార్పొరేట్ పద్ధతుల్లో వ్యవసాయాన్ని రైతుల నుంచి దూరం చేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. మల్లు భట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ముగ్గురు సిపిఎం నాయకులను కాంగ్రెస్ గూండాలు హత్య చేశారన్నారు. బిజెపి అతి దుర్మార్గమైన పార్టీ అన్నారు. జీరో అకౌంట్ లో మహిళలు 70 వేల కోట్లు దాచుకుంటే ఆ సొమ్మును ఆదానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వడ్డీకి ఇచ్చాడన్నారు. 6 గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేస్తుందని విమర్శించారు. భట్టి విక్రమార్క పరిపాలనలో దౌర్జన్యాలు, అరాచకం పెరిగిపోయిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం సత్తా చాటాలని, ఆ విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అదే ఏడుకొండలకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో రైతులకు ఎరువుల పంపిణీ చేస్తుండగా కాంగ్రెస్ నాయకులు సొసైటీ పై, సొసైటీ అధ్యక్షుడుపై, సిబ్బందిపై, రైతులపై దాడి చేశారన్నారు. సామినేని రామారావు హంతకులను అరెస్టు చేయాలని ఈనెల 25వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముందు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో ప్రజల పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు జొన్నలగడ్డ సునీత మాజీ సర్పంచ్ కొంగర వెంకటనారాయణ, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ హస్సన్, మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, నాయకులు బొడ్డుపల్లి కోటేశ్వరావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




# స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు చీరల పంపిణీ

**ముదిగొండ ప్రభాతవార్త:** బాణాపురం గ్రామంలో సోమవారం ఇందిరా మహిళా స్త్రీ శక్తి పథకం కింద డ్వాక్రా మహిళలు చీరల పంపిణీ కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉన్నం పూర్ణచందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను అందజేశారు. మహిళలకు చీరలను పంపిణీ చేస్తూ పథకం ప్రయోజనాలను వివరించిన నాయకులు, మహిళల ఆర్థిక-సామాజిక వలయాన్ని బలోపేతం చేస్తుందని అలాగే, కోటిమంది మహిళను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, కనపర్తి సీతారామరాజు, గుండాల వెంకటప్పయ్య, మేడి సుధాకర్, మరికంటి వీరబాబు, మరికంటి జ్యోతి, శీలం శ్రీను, మాచర్ల రాములు స్థానిక నాయకులు మహిళలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులపై కర్రలతో దాడి చేసిన సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రం

## - ఎర్ర జెండా పట్టు లేదంటే యూరియా కోసం లైన్ కట్టు అంటున్న వీరభద్రం. ఆగడాలు



**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని గోవిందపురం(ఎల్) గ్రామంలో లక్ష్మీపురం సొసైటీలో గత రెండు పర్యాయాల నుండి ఈ సంఘం చైర్మన్ మాదినేని వీరభద్రరావు సిపిఎం కార్యకర్తలకే పని చేస్తున్నాడు యూరియా లేక ఇబ్బందుల్లో ఉన్న రైతులకు అన్యాయం చేస్తూ ఉన్నాడు సొసైటీకి యూరియా వచ్చినదంటే నేను వచ్చే అంతవరకు ఎవరికీ పంపిణీ చేయవద్దని సీఈఓ కి చెప్పి అతను వచ్చిన తర్వాత సిపిఎం కార్యకర్తలకు మాత్రమే ఎంతమంది ఉంటే అంతమంది పేర్లను లిస్టు రాసి వారికి మాత్రమే యూరియా కట్టలు ఇచ్చేవాడు లోడు రాగానే ముందుగా తనకు ఉన్నటువంటి వ్యవసాయ భూమికి సరిపడినంత ప్రక్కకు తొలగించి మిగతాది తన అనుచరులకు తన ఉన్నటువంటి పార్టీ కార్యకర్తలకు తన బాటలో నడిచే వారికి మాత్రమే లిస్ట్ అవుట్ చేసి ముందుగా ఇచ్చేవాడు గత రెండు రోజుల క్రితం పిఎసిఎస్ నందుకు వచ్చినటువంటి యూరియా కట్టలు 400 యూరియా కట్టలు రారా ఈరోజు కూడా లక్ష్మీపురం గ్రామానికి ఇస్తామని ఈ గ్రామానికి చెందిన సిపిఎం కార్య నేతల లిస్టు రాస్తూ ఉన్నాడు అదే గ్రామంలో ఆ పార్టీలో లేని రైతులు సొసైటీ నందుకు వెళ్లి సొసైటీ చైర్మన్ ను అడగగా సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రం నేను రాసుకున్న లిస్టు మాత్రమే యూరియా కట్టలు



ఇస్తాను అని ఇక్కడికి వెళ్లిన రైతులు మీరు రాసిన లిస్టు చూపించమని అడగగా మీరు ఎవరు నన్ను అడగడానికి అని దుర్భాషతో మాట్లాడుతూ అక్కడికి వచ్చినటువంటి రైతులు యూరియా కట్టలు అడగగా వారిపై సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రం మరియు అతని అనుచరులు కర్రలతో రైతుల పైన దాడి చేయించి నాడు రైతులు అక్కడ సొసైటీలో ఓటు వేసి అతన్ని గెలిపించి నందుకు మంచి చేస్తాడని అనుకుంటే సొసైటీలో యూరియా కట్టలు యూరియా కట్టలతో పాటు కర్రలు కూడా దాచుకొని రైతులపై దాడి చేసిన దాని గురించి బోనకల్లు పోలీస్ స్టేషన్ లో ఆదూరి మనోజ్ కుమార్ ఎస్సీ మాదిగ కంచుమర్తి సరిత ఉమ్మనేని రవి కళ్యాణపు నాగేశ్వరరావు సాధం కొండలరావు కళ్యాణపు కాంత్ కుమార్ పసుపులేటి భద్రయ్య ఉమ్మనేని బాబు మరియు కొంతమంది రైతులు ఈ యొక్క దాడిని గురించి బోనకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగినది దీనిని వెంటనే స్పందించి పై అధికారులు కేసు నమోదు చేసి రైతులపై చేయి చేసిన కర్రలతో దాడి చేసిన తను అనుచరులను పెట్టి దాడి చేయించిన వీరభద్రం పై మరి కొంతమంది పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని గ్రామ రైతులు సొసైటీ సంబంధించినటువంటి రైతులు కోరుతున్నారు.

# నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తాం

## - పంచాయతీ ఎన్నికల్లో సిపిఎంని ఆదరించండి

**మధిర నవంబర్ 24 ప్రభాతవార్త :**

త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీకి అండగా నిలవాలని నిస్వార్థమైన నిష్పక్షపాతకంగా ప్రజా సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక బోడేపూడి భవన్ నందు సిపిఎం పార్టీ మధిర రూరల్ మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. మండలంలో పలు గ్రామపంచాయతీ లలో నిస్వార్థంగా ప్రజా పక్షాన పోరాడిన సిపిఎం పార్టీని ఆదరించాలని సర్పంచులుగా ఉపసర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే సిపిఎం శ్రేణులు గ్రామాలలో సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేశారని రానున్న కాలంలో నిస్వార్థంగా నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలంటే సిపిఎం ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇస్తామని చెప్పి ఇందిరమ్మ కమిటీల పేరుతో ఇండ్లను పక్కదారి పట్టించారని అర్హులైన పేదలకు మొండి చేయి చూపించారని అన్నారు. రైతు రుణమాఫీ పేరుతో రైతులందరికీ రుణమాఫీ చేయకుండా రైతాంగాని మోసం చేశారని అన్నారు. పెన్షన్లు మహిళలకు భరోసా ఇలా అడుగడుగునా సాధారణ ప్రజలకు మొండి చేయి చూపించటం జరిగిందని అన్నారు. కమ్యూనిస్టులు మాత్రమే నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు. మధిర మండలంలో కాంగ్రెస్ బిజెపి ఏతర శక్తులతో కలిసి స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలని మెరుగైన ఫలితాలు సాధించాలని సిపిఎం మండల కమిటీ నిర్ణయించినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య ఒట్ల శంకర్రావు మల్లారం మాజీ సర్పంచ్ మందదపు ఉపేంద్ర రావు తేలపోలు రాధాకృష్ణ నాయుడు శ్రీరాములు షేక్ వద్దండు సాహెబ్ బాజినేని వెంకట నరసయ్య సైదులు తొర్లికొండ రామకిషోర్ నాయకులు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**మధిర నవంబర్ 24 ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ బాలుర జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికల్లో మధిర మినీ స్టేడియం లో శిక్షణ పొందిన ఆరుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. క్రీడాకారులు తి సిద్ధు, శి. లక్ష్మి మగణేష్, శి .అభిషేక్, జు వెంకటకృష్ణ, తీ.శివ, శి.మనోహర్ , ఉత్తమ ప్రతిభ కనబరిచి ఖమ్మం జిల్లా జూనియర్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ ఎంపికల్లో



జిల్లా మొత్తం 150 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. మధిర నుండి ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 5, 6, 7 తారీకులలో మహబూబ్ నగర్ జిల్లాలో జరుగు జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో ఖమ్మం జిల్లా తరఫున ప్రాతినిత్యం వహిస్తారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా డి.వై.ఎస్.ఓ, టీ. సునీల్ రెడ్డి మధిర మినీ స్టేడియం వినియోగించుకొని జాతీయ స్థాయిలో సత్తా చాటాలని అభిప్రాయం వ్యక్తం చేసి, క్రీడాకారులను అభినందించారు. మధిర మినీ స్టేడియం ..అడ్మినిస్ట్రేటర్ ఇంచార్జ్ వై. చిన్ని , క్రీడాకారులకు కబడ్డీ కోచ్ కే. ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# కార్మికుల భీమా పెంపు గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**కొత్తగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త:**

జిల్లాలో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన భీమా పెంపు వివరణలను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయంలో కార్మికుల భీమా పెంపు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల భద్రతను బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు, అనుకోని మరణాల సమయంలో కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించే దిశగా భీమా మొత్తం పెంపు ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం సమాజమరణ భీమాను రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలకు, ప్రమాద మరణ భీమాను రూ.6 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 16.50 లక్షల కార్మికులు లబ్ధి పొందనున్నారని వివరించారు. భీమా ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి అందుబాటులో ఉండేందుకు కార్మిక శాఖ, భీమా సంస్థలు మరియు బోర్డులు సమన్వయంతో వేగంగా సేవలను అందించాలని అధికారులకు సూచించారు.



భీమా క్లెయిమ్ విధానం, అవసరమైన పత్రాలు, అర్హతలు, టోల్‌ఫ్రీ నంబర్లు వంటి సమాచారాన్ని గ్రామ స్థాయి వరకు విస్తృతంగా చేరేందుకు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. కార్మిక కుటుంబాలు ఏ కష్టకాలంలోనైనా ఆర్థికంగా కూలిపోకుండా రక్షించేందుకు ఈ భీమా పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వాహనాలను మంచి కండీషన్లో ఉంచుకోవాలి

**- వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 24 ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్లు, ఇతర అధికారుల వాహనాలను తనిఖీ చేశారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ వాహనాల రవాణాధికారి ఆర్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పోలీస్ వాహనాలను ఎస్పీ తనిఖీ చేశారు. దీనిలో భాగంగా జిల్లాలోని పోలీస్ డ్రైవర్స్ సమస్యలు,డ్యూటీలో భాగంగా వారి పనితీరును గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలను మంచి కండీషన్లో ఉంచుకోవాలని డ్రైవర్లకు ఎస్పీ సూచించారు. ప్రతి వెహికల్ కండిషన్ను ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. పోలీస్ శాఖలో డ్రైవర్లుగా పనిచేసే వారు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడంలో పోలీసు వాహనాల డ్రైవర్ల పాత్ర చాలా కీలకమని అన్నారు.ప్రతీ డ్రైవర్ కు తమ వాహన పనితీరు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని



సూచించారు. డ్రైవర్లు తమ విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహన తనిఖీల సమయాల్లో తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో విధులు నిర్వర్తించేటప్పుడు ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహారిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ ఎంటిఓ సుధాకర్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పేదమహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి పథకం ప్రసంశనీయం

**- అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి**

**- అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శంగా నిలిచింది**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**- పేద గ్రామీణ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేసిన ఎమ్మెల్యే**



**కొత్తగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త:**



నిరుపేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణి పథకం ప్రసంశనీయం, గత ప్రభుత్వానికి భిన్నంగా నాణ్యమైన చీరలు అందించి పేదమహిళల సామాజిక గౌరవం పెంపొందే దిశగా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండల గ్రామీణ మహిళలకు ఎన్ కే నగర్ కమ్మ కల్యాణ వేదికలో ఇందిరమ్మ చీరలు అందించారు. సుజాతనగర్ మండల గ్రామీణ మహిళలకు మండలంలో రైతువేదికలో చీరలు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు మోసే మహిళలను గౌరవిచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మహిళల విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పన వంటి అంశాలను ప్రభుత్వం ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతున్నామని, ప్రతి పల్లె, బస్తీలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులైన రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు, డ్రైన్ల నిర్మాణాలు పూర్తిచేశామని, భారీ తరహా ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి చోటులేకుండా పారదర్శకంగా అమలుచేస్తున్నామని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, ఆర్డీవో మధు, చుంచుపల్లి తహసీల్దార్ కృష్ణ, లక్ష్మిదేవిపల్లి తహసీల్దార్ శిరీష, నాయకులు వాసిరెడ్డి మురళి, సలిగంటి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రేపు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని నిర్వహించాలి

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**కొత్తగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త:**




బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, సమగ్ర సమన్వయంతో ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు విక్రమార్క మల్లు కలెక్టర్లను ఆదేశించారు. మొత్తం 3.50 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 304 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారని, ముందస్తుగా సమాచారం అందించి సమన్వయాన్ని బలోపేతం చేయాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌కు సూచించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల పథకాన్ని విస్మరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆర్థిక సాధికారత కోసం ఈ పథకాన్ని మరోసారి విస్తృతంగా పునరుద్ధరించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రెండు–మూడు విడతలుగా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ చేసినట్లు, రేపు మరోసారి పెద్ద ఎత్తున ఈ రుణాలను అందించనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్లు అత్యంత విజయవంతంగా నిర్వహించారని ప్రశంసిస్తూ, నాణ్యమైన చీరలను అందుకున్న మహిళలు వ్యక్తపరిచిన ఆనందాన్ని గుర్తుచేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులు మాట్లాడుతూ... రేపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలను అత్యంత శ్రద్ధతో, సమయపాలనతో, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలకు ఈ రుణాల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య కార్యక్రమంగా ఉన్నందున ఏ శాఖ ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని తక్షణం పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలం, ప్రతి గ్రామానికి చీరలు వేగంగా చేరేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిస్థితిపై నిర్మాణంలో ఉన్నవి, పూర్తైనవి, కేటాయించినవి పూర్తి వివరాలతో నివేదికలను వెంటనే సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఈ ఇండ్ల కేటాయింపులు పేదలు, నిజంగా అవసరం ఉన్న నిరుపేద కుటుంబాలకు మాత్రమే అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వందేమాతరం స్ఫూర్తిని ప్రతి గడపకూ తీసుకెళ్లాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**- దేశభక్తిని రగిలించేలా మార్మోగిన విద్యార్థుల నినాదాలు**

**- ఖమ్మంలో ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు**

ఖమ్మం నవంబర్ 24, ప్రభాతవార్త:





వందేమాతరం అనేది కేవలం ఒక గీతం కాదని, బ్రిటిష్ సామ్రాజ్య వెన్నులో వణుకు పుట్టించి, స్వాతంత్ర్య పోరాటంలో భారతీయులందరినీ ఏకం చేసిన ఒక విప్లవ అస్త్రమని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అభివర్ణించారు. సోమవారం ఖమ్మం నగరం పాత బస్టాండ్ దగ్గర వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో, యువతలో దేశభక్తిని పెంపొందించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఆనాడు స్వాతంత్ర్య సమరయోధులు ఈ గీతాన్ని ఆలపిస్తూనే ఉరికంబాలను సైతం చిరునవ్వుతో ఎక్కారని గుర్తుచేశారు. భారతదేశం మన మాతృభూమి అని, ఈ గడ్డపై సర్వాధికారాలు మనవేనని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు. పరాయి పాలనను తరిమికొట్టి, స్వరాజ్యాన్ని సాధించే క్రమంలో వందేమాతరం గీతం జాతి మొత్తాన్ని ఏకం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం కన్వీనర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ కుమార్ , దొంతు జ్వాల నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వీరవల్లి రాజేష్, జిల్లా కార్యదర్శి మమ్మీ అనిత, జిల్లా ట్రెజరర్ కొణతం లక్ష్మీ నారాయణ, జిల్లా ఐటీ ఇంచార్జ్ బోయిన్పల్లి సురేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కందుల శ్రీకృష్ణ, సీనియర్ నాయకులు గెంటేల విద్యాసాగర్, వక్కలంక సుబ్రహ్మణ్యం, దొడ్డా అరుణ, మంద సరస్వతి, మారుతినేని వీరభద్ర ప్రసాద్, బోయినపల్లి చంద్రశేఖర్, శ్రీరామనేని మనీ, రేఖ సత్యనారాయణ, మండలాధ్యక్షులు గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ, వాకదాని రామకృష్ణ, గుత్తా వంశీ. పాలెపు రాము, కంపసాటి అంజయ్య, మృత్యుంజయరావు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల పేరెంట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయకుమారి

ఖమ్మం నవంబర్ 24, ప్రభాతవార్త:




తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరకాల విజయకుమారి ఎంపిక అయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టి.జి.పి.ఏ. వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సమావేశంలో యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారికి అందించాల్సిన వసతులు, సౌకర్యాల కొరకు టి.జి.పి.ఏ.కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను ఎంపిక చేయడం పట్ల ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్, ఉపాధ్యక్షులు కోట లోకేష్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, జిల్లా కమిటీల నాయకులు, మండల, నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడలో పెద్దపాకకు ఘనసత్కారం

**- అభినందించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా**

ఖమ్మం కల్చరల్ నవంబర్ 24 ప్రభాతవార్త :




ఖమ్మం కు చెందిన ప్రముఖ గాయకుడు, కళాకారుడు పెద్దపాక విజయ్ కుమార్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ సారథ్యంలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను శని, ఆదివారాలలో విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో పెద్దపాక విజయ్ కుమార్ కవిత చదివి పాట పాడి సభికులను అలరించారు. అనంతరం జరిగిన సన్మానోత్సవంలో లక్ష్మీ షా పెద్ద పాకను శాలువా కప్పి మేమెంటోతో ఘనంగా సత్కరించి అభినందించారు. నిర్వాహకులు ఎలిమిశ్రీ, ఆర్డీవో, పలువురు సాహితీ ప్రముఖులు తదితరులు పెద్దపాకను అభినందించారు.

# ప్రభుత్వ విధులను జవాబుదారీగా నిర్వర్తించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నవంబర్ 24, ప్రభాతవార్త:

ప్రభుత్వ విధులను అధికారులు జవాబుదారీతనంతో పకడ్బందీగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జిల్లా అధికారులతో సోమవారం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.. మండల ప్రత్యేక అధికారులుగా విధులు నిర్వహిస్తున్న జిల్లా అధికారులు సంబంధిత మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజావాణికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అందించిన ఫీడ్ బ్యాక్ నివేదికలను తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓకు సూచించారు. ప్రతి జిల్లా అధికారి తనకు కేటాయించిన పాఠశాలలను తనిఖీ చేస్తూ ఆహార నాణ్యత, కిచెన్, పరిసరాలు ఇంప్రూవ్ చేయాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, వి.ఐ.పి. కార్యక్రమాల సమయంలో ప్రోటోకాల్ తప్పిదాలు ఉండవద్దని, వి.వి.ఐ.పి. కార్యక్రమాల షెడ్యూలింగ్ పక్కాగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం క్షుణ్ణంగా ప్రజా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందజేయాలని, జిల్లా అధికారులు తమ వద్ద ఈ సమాచారం ఎప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రాబోతుందని, జిల్లా అధికారులు తమ పరిధిలోని సిబ్బంది ఎన్నికల విధులు పక్కాగా నిర్వహించేలా అవగాహన కల్పించాలని అన్నారు. రానున్న ఎన్నికల విధులలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ. ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన కృష్ణవేణి విద్యార్థిని

**- హర్షం వ్యక్తం చేసిన యర్లగడ్డ వెంకటేశ్వరరావు**

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 24, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా గుర్తూరు గ్రామం లో ఈ నెల నవంబర్ 15 నుంచి 17 వరకు జరిగిన అండర్ 19 నెట్ బాల్ స్టేట్ లెవెల్ టోర్నమెంట్ లో ఖమ్మం జిల్లా బాలికల జట్టు మొదటి స్థానం సాధించి మెడల్ అందుకోవడం జరిగింది. డిసెంబర్ లో జరిగే జాతీయ స్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ కు ఖమ్మం కృష్ణవేణి జూనియర్ కాలేజీ విద్యార్థిని చిలుముల సాగరిక ఎంపిక కావడం పట్ల కాలేజ్ యాజమాన్యం యర్లగడ్డ వెంకటేశ్వర రావు ,గొల్లపూడి జగదీష్, ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య , అధ్యాపకుల బృందం హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కృష్ణవేణి జూనియర్ కళాశాల చైర్మన్ యర్లగడ్డ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడల్లోను మంచి ప్రతిభ కనబరచడం వల్ల మరింత ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తమ కళాశాల కు చెందిన విద్యార్థిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షదాయకం అన్నారు.

# ఎన్నికలపై ప్రజలకు అవగాహన ఉండాలి

**- ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్**

ఖమ్మం అర్బన్, నవంబర్ 24(ప్రభాతవార్త) :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా గ్రామస్తులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు. సోమవారంపోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పువ్వాడ ఉదయ నగర్ గ్రామ ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజా రక్షణ, భద్రత పోలీసుల లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడంలో పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.



# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

**- అనసూర్యమ్మకి నివాళి అర్పించిన ఎమ్మెల్యే పాయం**

పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 24:



నియోజవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన యగమాటి అనసూర్యమ్మ(86) ఆదివారం అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతురాలి కుటుంబ సభ్యులు యగమాటి నారాయణరెడ్డి, యగమాటి వెంకట్ రెడ్డి, యగమాటి సోమిరెడ్డి లను కలిసి పరామర్శించారు. అనంతరం రెడ్డిగూడెం గ్రామస్తులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడి గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రెడ్డిగూడెం గ్రామానికి మొట్టమొదటిగా మంచినీటి సౌకర్యం కోసం బావిని మంజూరు చేసింది ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అని గ్రామస్తులు గుర్తు చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు రెడ్డిగూడెం గ్రామానికి మంచినీరు సమృద్ధిగా లభిస్తుందని గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. అనంతరం హాయ్ వెంకటేశ్వర్లు గ్రామస్తులతో మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం, యువజన నాయకులు, పేరం వెంకటేశ్వర్లు, దాట్ల రాజేష్ సురేష్ రాజు, దుగినేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు యగమాటి సాగర్ రెడ్డి, సుంకరి రమణయ్య, కేశవార్జున్ రావు, చంద్రమోలి, పూజారి నవీన్, బరపాటి శివాజీ, బిళ్ళం సాంబశివరావు, కేత ప్రసాద్, సున్నం హనుమంత రావు, నేవూరి యాదిరెడ్డి, అండెం బుచ్చిరెడ్డి, యగమాటి రాజేంద్ర ప్రభాకర్ రెడ్డి, జమ్ముల రవీందర్ రెడ్డి, అండెం విజయకుమార్ రెడ్డి, జమ్ముల రంగారెడ్డి, జమ్ముల సత్తిరెడ్డి, అండెం కృష్టరెడ్డి, నేవూరి కర్ణాకర్ రెడ్డి, రామారావు, అండెం నర్సి రెడ్డి, లింగాల వెంకట్ రెడ్డి, వడ్లకొండ సోమిరెడ్డి, నాగిరెడ్డి, బోరెడ్డి ప్రతాపరెడ్డి, రామూర్తి, సాలయ్య, సోమనర్సయ్య, తదితరులు ఉన్నారు.

# నూతన కార్మిక చట్టాలపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 24:




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లో పీకే ఓసీ 2 సైట్ ఆఫీస్ వద్ద క్యాంటీన్ నందు "నూతన నాలుగు శ్రమ కోడ్ ల పై అవగాహన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిడిఎంఎస్ (మైనింగ్ సౌత్ జోన్, హైదరాబాద్ రీజియన్ 1 కమలేశ్ కుమార వర్మ , డిడిఎంఎస్ (మైనింగ్) సౌత్ జోన్, హైదరాబాద్ రీజియన్ జి. సనల్ కుమార్ , ఇంచార్జ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం. రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడిఎంఎస్ (మైనింగ్ సౌత్ జోన్, హైదరాబాద్ రీజియన్ 1 కమలేశ్ కుమార వర్మ, డిడిఎంఎస్ (మైనింగ్) సౌత్ జోన్, హైదరాబాద్ రీజియన్ జి. సనల్ కుమార్ సంబందిత అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు సింగరేణి ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు కొత్త శ్రమ కోడ్ లు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. నూతనం గా అమలు చేయబడ్డ 4 కొత్త కార్మిక కోడ్ లు 1. వరనాల నియామవళి, 2019, 2. సామాజిక భద్రత కోడ్ 2020, 3.పారిశ్రామిక సంబంధాల నియమావళి, 2020, 4,వృత్తి భద్రత, ఆరోగ్యం,పని పరిస్థితుల కోడ్ 2020. ఈ కోడల అమలు ద్వారా దేశంలోని శ్రామిక రంగంలో పారదర్శకత, సరళత మరియు సమగ్ర సంస్కరణలు చోటుచేసుకుంటాయని సమావేశంలో అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులందరికీ ఈ నూతన కోడ్ ల గురించి వివరాల పత్రాలు పంపిణీ చేసి ఉద్యోగుల సంక్షేమం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వో టు జిఎం బి. శ్రీనివాసు చారి, ఏరియా రక్షణ అధికారి డి.వెంకట రామారావు , ప్రాజెక్ట్ మేనేజర్ సౌరభ సుమన్, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ గారు, గుర్తింపు సంఘం బ్రాంచీ సెక్రటరీ వై రాంగోపాల్, ఐఎన్టీయూస్ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , పికిఓసీ2 మేనేజర్ సురేశ్, సిప్ట్ అధికారి పికేఓసి ఎం. లింగ బాబు , సిఫ్టీ అధికారి ఎంఎన్జీ ఓసీ ఆర్. బాస్కర్ రావు , సీనియర్ పర్సనల్ అధికారి రామేశ్వర రావు , సంక్షేమ అధికారులు వంశీ కృష్ణ , చంద్ర కిరణ్, సాయి మోనిక, ప్రైవేట్ కంపెనీల బాధ్యులు, ఉ ద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి

**- మణుగూరులో బీఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన ఆందోళన**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 24:



మణుగూరు మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకుమణుగూరు సీఎస్ పీ కాంటా ప్రాంతంలో పాడైపోయిన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలని,సీ ఎస్ ఆర్ అండ్ డీ ఎం ఎఫ్ టీ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కష్టాలు దృష్టిలో ఉంచుకుని గుంతల బండ రోడ్డును తక్షణమే సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం లోని పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఏ.జే రమేష్, కే. బ్రహ్మ చారి

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 24:** సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఏ.జే రమేష్, కే. బ్రహ్మ చారిలను సోమవారం ఎన్నుకున్నారు. మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో 4వ జిల్లా మహాసభలు ఈ నెల 23, 24 తేదీలలో కామ్రేడ్ కూకట్ల శంకర్ నగర్ లోని కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ ప్రాంగణంలో నిర్వహించడం తో పాటు మహాసభలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీఅధ్యక్షులుగా కే. బ్రహ్మచారి, కార్యదర్శిగా ఏజే రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా జీలకర్ర పద్మ పిట్టల అర్జున్ గద్దల శ్రీనివాస్ రావు, ఎస్ఏ నబి, దొడ్డ రవికుమార్, బి వెంకట రాజు, ఈసా వెంకటమ్మ సహాయ కార్యదర్శిగా కే. సత్య, జి ధనలక్ష్మి త్రి, భూక్య రమేష్, విజయగిరి శ్రీనివాస్, వజ్జా సుశీల, బందారు శరత్, రాజేష్ లు ఎన్నుకున్నారు. మరో 45 మందితో జిల్లా కమిటీ ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు కే బ్రహ్మచారి ఏ జే రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దుచేసి నాలుగో కోడులను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కోడ్ లను వెనక్కి తగ్గేవరకు అలుపెరుగని పోరాటం నిర్వహిస్తామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఏంజేపీటీ విద్యార్థి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 24:

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో కిన్నెరసాని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఈనెల 22వ తారీఖున ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖోఖో జట్టు ఎంపికలు నిర్వహించడం నిర్వహించారు. ఈ పోటీ ల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మణుగూరు ఏం జే పీ టీ విద్యార్థి సాయికుమార్ ఈనెల 27 నుంచి 29 వరకు సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువులో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడా పోటీలకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రజని సోమవారం తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థి సాయి కుమార్ ను ఉమ్మడి ఖమ్మంజిల్లా ఆర్ సీవో సీహెచ్ రాంబాబు, డీసీవో బ్యూలారాణి, వ్యాయామ ఉపాధ్యాయులు ముంజాల సురేష్, వ్యాయామ దర్శకులు పి వెంకట్రావు, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.






# హమాలి, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలి

**- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు**

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోరాటాలకు పుట్టినిల్లు రాష్ట్ర కార్యదర్శి బి.మధు..**

మణుగూరు, ప్రభుతవార్త, నవంబర్, 24:




రాష్ట్రంలో ఏడు లక్షల మంది హమాలీ కార్మికులకు, ట్రాన్స పోర్ట్ కార్మికులకు ప్రత్యేకంగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణుగూరు కిన్నెర కళ్యణ మండపంలో సోమవారం సిఐటియు 4వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు కొలగాని బ్రహ్మచారి, పిట్టల అర్జున్, ఈసం వెంకటమ్మ అధ్యక్షతన నిర్వహించిన మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారని, 4 లేబర్ కోడ్ లు అమలు చేయడం వలన కార్మికులు బానిసత్వంలోకి నెట్టవేయబడతారని అన్నారు బిల్డింగ్ వర్కర్స్ కు వెల్ఫేర్ బోర్డు కేటాయించిన 500 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. సిఐటియు అఖిల భారత మహాసభలలో నిర్ణయాలను అమలు చేయాలని మహాసభలలో సూచించారు. 31 రంగాలలో పనిచేస్తున్న సిఐటియు రాష్ట్ర మహాసభలు మెదక్ జిల్లాలో డిసెంబర్ 7, 8, 9 తేదీలలో జరుగనున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడలు వ్యతిరేకించకుండా అమలు చేసేందుకు సిద్ధంగా ఉండదన్నారు. గతంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఇంద్ర పార్క్ కు వెళ్తే అరెస్టులు చేసేవారన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండ్లలోనే అరెస్టులు చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో సిఐటియు మరింత విస్తరించాలని ఆకాంక్షి ంచారు. భద్రాద్రి కొత్తగూడెం పోరాటాలకు, ఉద్యమాలకు పుట్టినిల్లు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు అన్నారు. అన్ని విభాగల్లో కార్మిక ఉద్యమాలు నిర్మించడంలో సీ ఐటీయూ అగ్రభాగాన ఉందని అన్నారు. సిఐటియు దోపిడి లేని వర్గ సమాజం కొరకు పనిచేస్తుందన్నారు. సోషల్ మీడియాలో నాలుగు కోడ్ ల పై బిజెపి, బిఎం ఎస్ అసత్య ప్రచారాలు చేస్తూ కార్మికులను పక్కదోవ పట్టిస్తున్నారని, పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు నిత్యవసర ధరలు పెంచుతున్నాయని, కానీ కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయడం లేదన్నారు. చట్టసభలలో కార్మిక వర్గ నాయకత్వం ప్రవేశించాలని అప్పుడే కార్మిక హక్కులు రక్షించబడతాయని అన్నారు. ఈ నెల 26న అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన తెలియజేస్తామన్నారు. జనవరి 19న కార్మిక కర్షక ఐక్యత వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో కార్మిక ఐక్యత ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరం సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏజే రమేష్, కే బ్రహ్మచారి, జి పద్మ ,ఎం వి అప్పారావు, గద్దల శ్రీనివాస్ రావు, ఎస్ ఏ నబి ,బి వెంకటరాజు నర్సా రెడ్డి ఆహ్వాన సంఘం అధ్యక్షులు నెల్లూరి నాగేశ్వరరావు కోశాధికారి సత్రపల్లి సాంబశివరావు కొడిశాల రాములు తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా 25,26 తేదీల్లో నిరసన

**- 90కోట్ల శ్రామికులకు మోడి ద్రోహం**

**- జీఎల్‌బికేఎస్ గౌరవాధ్యక్షులు ఎస్‌వి**



ఇల్లందు అర్బన్, నవంబర్ 24, ప్రభాతవార్త : మోడీ ప్రభుత్వం 29కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్ ల అమలు చేయటానికి పూనుకోవటం 90 కోట్ల శ్రామికులకు ద్రోహం చేయడమేనని కార్పొరేట్ల జపం చేస్తున్న సంఘ్ పరివార శక్తులు,మోడిషా చర్యలో భాగమని లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా 25 బొగ్గుగనులపైకాంట్రాక్టు,పర్మినెంటుకార్మికులునల్లబ్యాడ్జిలతో నిరసన తెలపాలని 26న జిఎం ఆఫీసు వద్ద ధర్నా చేయాలని జీ ఎల్ బి కే ఎస్ గౌరవాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. ఇల్లందులో జరిగిన జీ ఎల్ బి కే ఎస్,ఎస్ సి సి డబ్ల్యూ యు ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి కార్మిక సంఘాలు జిఎల్ బికేఎస్,తెలంగాణ ఉద్యోగుల సంఘం, ఎస్సీకేఎస్,టిఎస్టియుసి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఆందోళన కార్యక్రమాలకు పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాయని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిఎల్బికే ఎస్ జనరల్ సెక్రెటరీజె.సీతా రామయ్య,కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి.రాసుద్దీన్,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కే.సారంగ పాణి,కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజియన్ అధ్యక్షులు కొండపల్లి శ్రీనివా స్,కొప్పుల శ్రీనివాస్,బయ్యా వరప్రసాద్,కాపుకృష్ణ,పోషం బాబు,ఇప్టుఏరియా కమిటీఅధ్యక్ష, కార్యదర్శులు రావూరి ఉపేందర్ రావు,డి.మోహన్ రావు తదితరులుపాల్గొన్నారు.

## "రాజు వెడ్స్ రాంబాయి" చిత్ర బృందానికి సన్మానం

ఇల్లందు, నవంబర్ 24, ప్రభాతవార్త:






ఇల్లందు మండలంలోని కొమరారం గ్రామానికి చెందిన యువ దర్శకుడు కాంపాటి సత్యం దర్శకత్వం వహించిన"రాజు వెడ్స్ రాంబాయి" సినిమా సోమవారం ఇల్లందు పట్టణంలోని సీతారామ టాకీస్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రమోషన్ కార్యక్రమం కోసం చిత్ర యూనిట్ సభ్యులు పట్టణానికి రాగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ వారు దర్శకుడు కాంపాటి సాయిలు, గేయరచయిత మిట్టపల్లి సురేందర్‌లను శాలువాలతో సత్కరించారు.మారుమూల గ్రామం నేపథ్యంలో యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం విజయవంతంగా నడుస్తుండటంతో, దర్శక బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, నాయకులు దేరంగుల పోషం, పాలడుగు రాజశేఖర్, చిన్నారి, ఇమ్రాన్, శ్రీకాంత్, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్‌ను వెనక్కి తీసుకోవాలి

**- టియుసిఐ డిమాండ్**



ఇల్లందు అర్బన్, నవంబర్ 24, ప్రభాతవార్త:



మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశంలో కార్మిక వర్గ హక్కులపై కత్తి కట్టిందన్నారు.కార్మిక వర్గం ఐక్యం చేసి లేబర్ కోడ్స్ ను తిప్పి కొట్టేందుకు ఐక్యం కావాలని కోరుతూ సోమవారం జిసిసిలో హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం బొల్లా సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, ఈనెల 27న కొత్తగూడెం ఉర్దూ గర్ల్ లో జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ దేశంలో కార్మిక శ్రమను దోచేందుకు కార్మికులకు రక్షణ కవచంగా ఉన్న చట్టాలను సమూలంగా మార్చివేసి కార్మికులను బలహీనపరిచేందుకు 8 గంటల పనిని రద్దుచేసి 10 నుండి12 గంటలు వారానికి 48 గంటల పేరుతోటి ఈరోజు కార్మికులకు హక్కులు లేకుండా నిర్ధాక్షణంగా కార్మికులను యాజమాన్యాలు తొలగించే విధంగా లాకౌట్ చేసే విధంగా కదిలితే మెదిలితే అనేక ఆంక్షలతో నేడు యాజమాన్యాలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం చట్టాలను తీసుకొచ్చిందని కార్మిక వర్గం ఈ చట్టాలను వెనక్కి కొట్టేందుకు పోరాటాలకు ముందు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఏరియా నాయకులు బొల్లి రవి హమాలీ యూనియన్ కార్యదర్శి శ్యామ్ బి శీను, మోటం సంపత్, ఎలేందర్, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## జల్ సంచాయ్ జన్ బాగిదారి జ్ఞాపికలు అందుకున్న అధికారులు

**- జాతీయ జల పురస్కారాల్లో కలెక్టర్ జితీష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు**







అన్నపురెడ్డిపల్లి,నవంబర్ 24,ప్రభాతవార్త: జల్ సంచాయ్ జన్ బాగిదారి అవార్డును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వీకరించిన విషయం పాఠకులకు విధితమే.జాతీయ జల పురస్కారాల్లో భాగంగా అన్నపురెడ్డిపల్లి ఎంపీడీవో మహాలక్ష్మి =్ర,ఎంపీఓ షబ్నా,ఏపీవో ప్రమీళ,ఏపీఎం నాగేశ్వరావు లు జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలను కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు.అన్నపురెడ్డిపల్లి మండలంలో 5200 ఇంకుడు గుంతలు నిర్మించినందుకు ఈ గౌరవం దక్కిందని అధికారులు తెలిపారు.తొట్టిపంపు గ్రామపంచాయతీలో యంత్రాలను వినియోగించకుండా నిర్దేశించిన ఇంకుడు గుంతల లక్ష్యాలను పూర్తి చేసినందుకుగాను పంచాయతీ సిబ్బంది వేముల వెంకటేశ్వర్లు,కణితి ప్రసాద్ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు వేణుగోపాల్,విద్యా చందన,జడ్పీ సీఈవో బి నాగలక్ష్మి ,పలువురు అధికారులు,పంచాయతీ కార్యదర్శి పిల్లి వెంకటేష్ తదితరులు ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## జిల్లా అధ్యక్షురాలిని కలిసిన ఇబ్రహీమ్

ఇల్లందు, నవంబర్ 24, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవి ప్రసన్నను సోమవారం జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీమ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిసిసి అధ్యక్షురాలు సూచించినట్లు ఇబ్రహీమ్ తెలిపారు.

## పేదోడి సొంతింటి కల సాకారమే లక్ష్యంగా ప్రజాపాలన

**- ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ళ భూమి పూజల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు, నవంబర్ 24, ప్రభాతవార్త:



ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఐటీడిఏ ఆధ్వర్యంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి బొజ్జాయిగూడెం, సుదిమళ్ళ, సుభాష్ నగర్, బాలాజీ నగర్ గ్రామాలలో భూమి పూజ నిర్వహించి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో మాట్లాడుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య అర్హులైన పేదలకు స్వంత ఇల్లు కలను నిజం చేయడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ళను పూర్తి చేయాలని సూచించారు. అర్హులకు సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఇల్లందు మండల మాజీ ఎంపిపి చీమల నాగరత్నమ్మను వారి నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే సుదిమళ్ళ గ్రామానికి చెందిన ఊకే స్వామిని ఎమ్మెల్యే పరామర్శించారు.ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా స్వాగతించారు. కార్యక్రమాలలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు, సొసైటీ చైర్మన్ మెట్ల కృష్ణ, నాయకులు పూనెం సురేందర్, చిట్టిబాబు, దనుంజయ్, రామచంద్రు, వెంకటేశ్వర్లు, అరెం కిరణ్, మాజీ సర్పంచులు కల్తీ పద్మ, పాయం స్వాతి, మహిళా మండల అధ్యక్షురాలు మోకాళ్ల వెంకటమ్మ, బానోత్ శారద, ప్రసన్న కుమార్ యాదవ్, నాగార్జున్, టౌన్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మలను కలిసిన కల్లూరు ఎసిపి అధికారిణి

దమ్మపేట, నవంబర్ 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును



కల్లూరు ఎసిపిగా నూతనంగా నియమిత్కులె బాధ్యతలు చేపట్టిన ఐపిఎస్ అధికారి వసుంధర యాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో మంత్రి తుమ్మలను సోమవారం మర్యాదపూర్వకంగా ఎసిపి వసుంధర యాదవ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌లు కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు.

# నారంవారిగూడెంలో ఉద్రిక్త పరిస్థితులు

**భూమి విషయంలో ఇరువర్గాలు ఘర్షణ**

**కత్తులతో దాడులు చేసుకున్న వైనం**

**ఇద్దరికి తీవ్ర గాయాలు**

అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామంలో భూమి విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాలు కత్తులు, కర్రలతో దాడులు చోటు చేసుకోవడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్తితులు నెలకొన్నాయి. గ్రామంలో ఐదు ఎకరాల పొలమును అదే గ్రామానికి చెందిన మంగా వెంకటేశ్వర్లు, గణేషు అనే ఇరువురు శ్రీహరి అనే వ్యక్తి వద్ద



కొనుగోలు చేసి అరటి సాగు చేస్తున్నారు. అయితే ఈ భూమి తనదేనంటూ అదే గ్రామానికి చెందిన గేదెల విష్ణు కుటుంబ సభ్యులు చెబుతుండగా ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య గత కొంతకాలంగా ఘర్షణలు జరుగుతూ ఉండగా పోలీసులను కూడా ఆశ్రయించడం జరిగింది. అయితే సోమవారం సదురు పొలంలో గల అరటి తోటను గేదెల విష్ణు కుటుంబ సభ్యులు నరికి వేశారని మంగ వెంకటేశ్వర్లు, గణేష్ ఆరోపిస్తూ వారి వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో వారి మధ్య పరస్పరం వాగ్వాదం జరగింది. ఈ క్రమంలో గేదెల విష్ణు మనవడు మంగా వెంకటేశ్వర్లు గణేష్ లపై కత్తితో దాడి చేయడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని అదుపు చేయగా గాయపడిన వారిని వైద్యశాలకు తరలించారు. ఇరువురి పరిస్థితి విషమంగా ఉన్న క్రమంలో ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇళ్ళను కూల్చివేయడం దుర్మార్గపు చర్య: సలీమ్

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త: పేద ప్రజలు నిర్మించుకున్న గుడిసెలను నిర్దాక్షి ణ్యంగా కూల్చివేయడం దుర్మార్గపు చర్య అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ పేర్కొన్నారు. ఇళ్ళ కూల్చివేతను వ్యతిరేకిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష సోమవారం నాటికి 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ గత 5,6 సంవత్సరాలుగా



సర్వేనెంబర్ 1228 లోని ప్రభుత్వ భూములో పేద ప్రజలు అడవి నరికి, గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తూ వస్తున్నారు. అట్టి ప్రజల ఇళ్లను దౌర్జన్యంగా ఎటువంటి సమాచారం లేకుండా ప్రభుత్వం, అధికారులు, పోలీసులు కూల్చేయటం దుర్మార్గపు చర్య అని, ఒకపక్క ప్రభుత్వం పేద ప్రజలు ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకుంటే వాటిని తొలగించవద్దని చెబుతున్న, అశ్వరావుపేట కాంగ్రెస్ నాయకులు దానిని పక్కనపెట్టి వారికి ఇష్టారాజ్యంగా పేదల ఇళ్లను కూల్చి వేస్తూ, పేదలపై ఇష్టారాజ్యంగా దౌర్జన్యానికి తెగబడుతున్నారని అన్నారు. అశ్వరావుపేట కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకోవాలని, ప్రజలను ఇలా కష్టపెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, నష్టపోయిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు ఎన్నికల స్టంట్

**జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్,**

**బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు మరికంటి ధనలక్ష్మి ధ్వజం**

నేలకొండపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త: బతుమ్మ చీరల పంపిణీ కేవలం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ లబ్ధిపొందేందుకు మాత్రమేనని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు మరికంటి ధనలక్షి మ్మ తీవ్రంగా ధ్వజమెత్తారు. సోమవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో మరికంటి ధనలక్షి మ్మ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చీరల పంపిణీతో మహిళలను మరోమారు మోసం చేస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీ చేసిన విషయంను గుర్తు చేశారు. ప్రతీ నెలా రూ.2,500లు ఇస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని అన్నారు. చేయుత, ఆసరా పెన్షన్స్ బకాయిలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులను హామీల పై మహిళలు



నిలదీయాలని ఆమె చెప్పారు. రెండేళ్లుగా చీరలు ఇవ్వకుండా ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చీరలు పంపిణీ చేస్తున్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు నమ్మవద్దని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# సిపిఐ పోరాటాలతోనే హక్కులు

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**

**వరంగల్ క్రాస్ రోడ్డులో ప్రచార జాతకు ఘన స్వాగతం**

**ఎర్రజెండాలతో ఎరుపెక్కిన దండి భాస్కర్ సర్కిల్**

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త

సిపిఐ పార్టీ చేసిన పోరాటాలతోనే హక్కులు సాధించుకోగలిగామని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో సామ్రాజ్యవాదానికి స్వాతంత్రం అనంతరం తెలంగాణ రాచరికానికి ప్రజల కోసం పోరాడిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్



క్రాస్ రోడ్ లో గల దండి భాస్కర్ సర్కిల్లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. తొలుత కూసుమంచి నుంచి ఖమ్మం రూరల్ లోకి ప్రవేశించిన జాతకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీగా కొనసాగింది. మద్దులపల్లి, వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటుచేసిన అరుణ పతాకాలను సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మోలానా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే ఈ సభ భవిష్యత్తు కమ్యూనిస్టు ఉద్యమానికి స్ఫూర్తిగా నిలవన ఉందన్నారు. పాల కులు అనుసరిస్తున్న విధానాలు పెరుగుతున్న మతోన్మాదం ఆర్థిక అంతరాలు రాజ్య హింస వీటన్నిటికీ వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఆసన్న మైందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రజల మధ్య విభజన రేఖ తీసుకువచ్చి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు ఇటువంటి దశలో కమ్యూనిస్టుల అవసరం మరింత పెరిగిందని అది ఇప్పటికే శ్రీలంక లాంటి దేశాల్లో నిరూపితమైందన్నారు. ఈ వందేళ్ల చరిత్ర నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు కార్మోన్ ముకులను చేసేందుకు దోహదపడుతుందన్నారు. ప్రచార జాత రాకతో దండి భాస్కర్ సర్కిల్ ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. సిపిఐ శ్రేణులు ఉత్సాహం ఉరకలేసింది. దారి పొడుగునా ఏర్పాటుచేసిన ఎర్రజెండాలతో ఎర్ర రంగు పొలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకురాలు పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వలీవుల్లా ఖాద్రి , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి, సిద్ధినేని కర్ణ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట హైస్కూల్‌కు జల భగీదారి అవార్డు

**కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంశాపత్రం అందుకున్న హెచ్ఎం**

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త: అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జల భగీదారి అవార్డు లభించింది. కలక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన అవార్డుల ప్రధానోత్స వకార్యక్రమంలో అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని అందించారు. జల సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు జలసంరక్షణ కోసం పాఠశాల ఆవరణలో అధిక సంఖ్యలో ఇంకుడు గుంతలను నిర్మించి భూగర్భ జల రీచార్జ్ ను పెంపొందించుటకు కృషి చేసినందుకు గాను ప్రధానోపాధ్యాయురాలు హరిత ను ప్రశంసిస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అవార్డ్ ను అందించారు. పాఠశాల ఆవరణలో వృధానీరు భూమిలో ఇంకుటకు గాను 6 ఇంకుడు గుంతలను నిర్మించి పాఠశాలల్లో అత్యధిక ఇంకుడు గుంతలను నిర్మించిన పాఠశాలగా గుర్తింపు పొందినందుకు ఈ అవార్డ్ లభించింది. ఈ పాఠశాలకు అవార్డు రావడం పట్ల అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, ఎం ఇ ఓ ప్రసాదరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# బీసీ లకు రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వం విఫలం..

**!గ్రామ పంచాయతీల్లో బిసీ జనాభా ఉన్నా వక్క వార్డు కూడా కేటాయించని దుస్థితి.**

*కొణిజర్ల నవంబర్ 24 ప్రభాత వార్త :*

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలని సిపిఐ(ఎం) పార్టీ నాయకులు డిమాండ్ చేస్తూ, స్థానిక కొణిజర్ల మండల అభివృద్ధి అధికారికి సోమవారం వినతి పత్రం అందించినారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం శనివారం నాటి సాయంత్రానికి



గ్రామ పంచాయతీల సర్పంచులు వార్డులు గ్రామ పంచాయతీలకు సర్పంచ్లు, వార్డులకు రిజర్వేషన్లు ఖరారు చేసి ప్రకటించిన సంగతి తెలిసిందే, కాగా కొనిజర్ల మండలంలో సుమారు ఏడు గ్రామ పంచాయతీలలో బీసీల జనాభా ఘనంగా ఉన్నా కూడా కనీసం ఒక్క వార్డు కూడా కేటాయించకపోవడం దురదృష్టకరమని, తద్వారా బీసీల హక్కులను కాలరాయడమేనని విమర్శిస్తూ, ఓ పక్క కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తున్నామని వారికి స్థానిక సంస్థల్లో అత్యధికంగా సీట్లు కేటాయిస్తామని హామీలు ఇచ్చి చేతులు దులుపుకొని, మొండి చేయి చూపి విఫలమైందని తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు, ఎలక్షన్ కమిషన్ స్పందించి గ్రామపంచాయతీల్లో బిసిల జనాభా దామాషా ప్రకారం వార్డుల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి సమన్యాయ సమానత్వం పాటించి, వారి హక్కులను కాపాడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి శ్రీనివాసరావు, పాపగంటి నాగేశ్వరరావు, కంపసాటి శివరామకృష్ణ షేక్ మహబూబ్ అలీ, ఇల్లందుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్లో చేరి

*కారేపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త*



సీతారాంపురం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నేతలు గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లి అప్పారావు బానోతు రాంసింగ్ లు సోమవారం వైరా క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరు ప్రజా పాలన ప్రభుత్వం ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య పెద్ద బోయిన ఉమా శంకర్ సుడిగాలి బిక్షమయ్య మాజీ ఎంపీటీసీ ఎజు దాసు బానోతు రూపుల పప్పుల వెంకటేశ్వర్లు మర్స కట్ల రోశయ్య నాగళ్ళ నాగేశ్వరరావు సుడిగాలి ఉపేందర్ పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**ఆశీర్వాదం, ఆత్మీయ పలకరింపు**

*వైరా నవంబర్ 24 (ప్రభాతవార్త)*

బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం నాడు వైరా టౌన్ లో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వైరా శాంతినగర్ లో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సక్కుబాయి కాలు ఇటీవల ఫ్రాక్చర్ కాగా నామ పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. తర్వాత మధిర రోడ్డు, లీలా సుందరయ్య నగర్ వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ నాగబత్తిని భాస్కరరావు నాగవేణి ల కుమారుడు సత్యార్థి వివాహం ప్రమీల తో ఇటీవల జరగగా వారింటికి వెళ్లి నూతన వధూవరులను నామ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, మాజీ ఎంపీపీ, దిశా కమిటీ సభ్యులు కృష్ణార్జున రావు, మాజీ జడ్పీ కోప్షన్ సభ్యులు షేక్ లాల్ మహ్మద్, మాజీ దిశా కమిటీ సభ్యులు బాలాజీ, మాజీ సర్పంచ్ జవ్వాజి పెద్ద భద్రయ్య, కామినేని శ్రీనివాసరావు, మాదినేని దుర్గా ప్రసాద్,



దొంతెబోయిన వెంకటేశ్వరరావు, దేవరాజు, ఎదునూరి శ్రీను, గోపి యంద్రాతి గోపాలరావు, నూకల వాసు, మిట్టపల్లి సత్యాంబాబు, వజినేపల్లి చక్రవర్తి, మన్నె సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## రామారావును హత్య చేసిన హంతకులను శిక్షించాలని

*వైరా వైరా టౌన్ నవంబర్ 24 (ప్రభాతవార్త)*

సిపిఎం నేత సామినేని రామారావు ను హత్య చేసిన నేరస్తులను అరెస్ట్ చేయాలని కలెక్టరేట్ వద్ద జరుగు మహాధర్నా కు సిపిఎం శ్రేణులు కదిలి రావాలని. సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. గతనెల 31న సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావును అతి దారుణంగా కిరాతకంగా హత్య చేసిన నేరస్తులను ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు నేరస్తులను అరెస్ట్ చేయలేదని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షి ంచాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు జరుగు నిరసన, మహాధర్నా కు వైరా నియోజకవర్గం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటన కోరారు.

# అధైర్య పడవద్దు నేనున్నాను ఎన్నికల హామీలన్నీ అమలు

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

*కారేపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త*

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం అధైర్య పడవద్దు నేనున్నాను తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం పర్యటనలో భాగంగామండల వివిధ గ్రామాలలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. వెంకటయ్య తండా గ్రామంలో మంగళం కంపెనీ ఎండి రాజేందర్ సహకారంతో పాఠశాల విద్యార్థులకు మూడు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎండి రాజేందర్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు ఏఐ విద్యా బోధన అందించే క్రమంలో పలు వసతులు కల్పించారు. అనంతరం వెంకటయ్య తండా గ్రామంలో సిసి రోడ్డు



పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రమైన కారేపల్లి లోసుమారు రెండున్నర కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 44 సీసీ రోడ్డులను వైరా ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైరా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని, ప్రజా ప్రభుత్వంలో పేదలు సంతోషంగా ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదలసంక్షేమం కోసం సంక్షేమ కార్యక్రమాలనుకొనసాగిస్తోందనిచెప్పారు. కారేపల్లి మండలన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా వివిధ గ్రామాలలో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యేమన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో రవీంద్ర ప్రసాద్, సింగరేణి సీఐ సాగర్ ఎస్ఐ గోపి, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, బానోత్ రామ్మూర్తి, బానోతు దేవులా నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, అడ్డగోడ ఐలయ్య మేదరిటోనీ, భీముడు, హీరాలాల్, డేగల ఉపేందర్, గోపాల్ నాయక్, హేమలత బాలాజీ నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రబీ పంట సాగు కోసం రైతులతో ఎమ్మెల్యే ముఖ్య సమావేశం

*వైరా టౌన్ నవంబర్ 24 (ప్రభాతవార్త)*

ఈరోజు ఉదయం 10:30 గంటలకు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన వైరా రిజర్వాయర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు మరియు అఖిలపక్ష నాయకులతో రబీ పంట సాగు కోసం సాగు నీరు విడుదలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మాజీ జడ్పీటీసీ, ఎంపిటిసిలు మరియు మాజీ సర్పంచులు, వార్డు నెంబర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు. సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, మరియు అఖిలపక్ష నాయకులు, ఆయకట్టు కింద రైతులు అందరూ సకాలంలో హాజరు కాగలరని ప్రాజెక్టు కింద ఉన్న రైతులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

గాజుల వెంకయ్య చిత్రపటానికి నివాళులు కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త: కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామా నికి చెందిన గాజుల వెంకయ్య చిత్రపటా నికి ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్, సామాజిక సేవకులు చాగర్ల అంజ లి, షేక్ ఖాజా, పాటిబండ్ల ప్రసాద్, మా మిడాల మోహన్ రావు, భూక్య శ్రీరాము, ఆలోత్ శివ, బి. దేవి పూలమాలవేసి నివా ళులర్పించారు. సోమవారం నిర్వహించిన వెంకయ్య జ్ఞాపకార్థ కూడికలో వారు పాల్గొ ని నివాళులర్పించారు. వెంకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకయ్య మృతి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య సతీమణి గాజుల ముత్తమ్మ, గాజుల కుమారి దంపతులు, మాజీ సర్పంచ్ మాలోత్ రామచందర్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీకి చెందిన ఉద్యోగి చాగర్ల లక్ష్మయ్య, గ్రామ స్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొ న్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం.

*ఏన్కూరు, నవంబర్ 24, ప్రభా వార్త*

:రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని.. రైతులు పండించిన ప్రతి ధా న్యపు గింజను.. ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని. శాసనసభ్యు లు మాలోతు రాందాసు నాయక్ తెలిపారు. ఏనుకూరులోని వ్య వసాయ మార్కెట్ నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. . రైతులు దళారుల చీటింగ్ కు గురికాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో నే ధాన్యాన్ని విక్రయించి.. పూర్తి మద్దతు ధర పొందా ని ఆ సూచించారు. కాం గ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. సన్న రకం ధాన్యం క్వింటాలు ధర 2389 రూపా యలకు.. దొడ్డు రకం ధాన్యం క్వింటాలు 2369 రూపా యలకు కొనుగోలు చేయడం జరుగుతుంద న్నారు. రైతులకు గులాబీ పార్టీ వరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. . రైతు భరోసా అందించడంతో రైతుల ఇళ్లల్లో ఆనందం వెల్లివిరిస్తుందన్నారు. ధాన్యం కల్లాల్లో కలియతిరిగి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో గార్ల ఒడ్డు సొసైటీ చైర్మన్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్, ల చ్చి రామ్ నాయక్, తదితరులు పాల్గొ న్నారు.

## యుటిఎఫ్ విస్తృత స్థాయి సమావేశాల విజయవం తం చేయాల

*కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త :*

యుటిఎఫ్ కల్లూరు లో నిర్వహిస్తున్న జిల్లా విస్తృత స్థాయి సమావేశాల్లో పాల్గొని విజయవం తం చేయాలని యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఏం. నరసింహారావు, ఆడిట ర్ వేణు, సీనియర్ నాయకులు శేషయ్య పిలుపునిచ్చారు. సీనియర్ టీచర్స్ కు టెట్ నుండి మినహాయింపు క ల్పించాలని ప్రధాన మంత్రి కి మెయిల్స్, యంపీలకు వినతి పత్రాలు సమర్పించాలని ఉపాధ్యాయులను కోరా రు. ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో నల్లమోతు శ్రీనివాసరావు, జక్కుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికి వెళ్లే రహదారికి సీ సీ రోడ్డు నిర్మించాలి

*ఏన్కూరు, నవంబర్ 24, ప్రభాత వార్త*

ఏన్కూరు స్మశాన వాటికకు రహదారికి సీసీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ కు గ్రామస్తులు వినతి పత్రాన్ని అంద జేశారు. స్మశాన వాటికకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి మె యిన్ రోడ్డు మీదుగా వెళ్లాల్సి వస్తుందని వాపోయారు. ఆధ్వానంగా ఉన్న రోడ్డు బా గు చేయించిసీ సీ రోడ్డు నిర్మాణం చేస్తే గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాందాస్ నాయక్ సం బంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణం జరిగేలా చూడాలని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు మేడ ధర్మారావు, మాదినేని లెనిన్, కట్ట సత్యనారాయణ, దారా చక్రి, మాదినేని నరసింహారావు ఉన్నారు

## వేంసూరు హాస్టల్ విద్యార్థులకు చలికోట్ల పంపిణీ

**వేంసూర్, నవంబర్ 24, ప్రభాతవార్త:**

వేంసూరు మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాలు అభివృద్ధి శాఖ బాలుర వసతిగృహం విద్యార్థులకు ప్రత్యేక తనిఖీ అధికారి మండల ఎడ్యుకేషన్ అధికారి సిహెచ్.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డా.తిమ్మిడి నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం రోజు చలికోట్ల పంపిణీ చేశారు.చలి తీవ్రతను గ్రహించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా హాస్టల్ విద్యార్థులకు ఈ చలికోట్లను



సరపరా చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్, అమాన్, సృజందేశ్, ప్రసన్నకుమార్, పవన్ బాబు, యూసఫ్ పాషా, యశ్వంత్, మణి, దీక్షి త్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో సిగ్నల్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే...

**- 12:30 లక్షలు మున్సిపల్ నిధులతో ఏర్పాటు...**

**సత్తుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త :**

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో నీ ప్రధాన నాలుగు కుడళ్ళ రింగు సెంటర్, పాత సెంటర్లోని కాకర్లపల్లి వెళ్లే రహదారి వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన సిగ్నల్ లైట్లు ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సోమవారం రాత్రి ప్రారంభించారు. దాదాపు 12:30 లక్షల రూపాయల మున్సిపల్ విధులతో ఏర్పాటు చేసిన ఈ సిగ్నల్ లైట్లు వల్ల వాహనదారులకు ప్రమాదాలు నివారించడానికి ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. పట్టణంలో ఈ సిగ్నల్ లైట్లు వ్యవస్థ దాదాపు ఆరు నెలలనుంచి పనిచేయక అస్తవ్యస్తంగా ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సూచనల మేరకు మున్సిపల్ కమిషనర్ నరసింహన్ మున్సిపల్ నిధులతో తిరిగి ఈ సిగ్నల్ లైట్లుఏర్పాటు చేశారు. ప్రజలు సిగ్నల్ లైట్లు గురించి అలవాటు పడేంత వరకు ట్రాఫిక్ పోలీసులను



ఇక్కడ ఏర్పాటు చేయాల్సిందిగా సీఐ తుమ్మలపల్లి శ్రీహరిని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ దోమఆనంద్ బాబు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, మున్సిపల్ ఏఈ సురేష్, మాజీమున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ అధ్యక్షుడు గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు ఉడతలేని అప్పారావు,ఎండి కమలపాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాదు, కంటేనాగలక్ష్మి ్మ అధికారులు అనాధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఎంపీడీవో దుకాణాల సముదాయాల వేలం తేదీల్లో మార్పు....

**సత్తుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల ఐదు దుకాణాల సముదాయాలకు ఈదిగువ తెలిపిన తేదీలలో టెండర్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. సముదాయాలను12/2025 నుండి11/2028 మాసముల వరకు విడివిడిగా అద్దెకిచ్చుటకు సీల్డ్ టెండర్లు కోరుచున్నాము. దరఖాస్తులు 25 112025 నుండి 1122025 సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు ఇవ్వబడును. సీల్డ్ టెండర్లు స్వీకరించుటకు ఆఖరి తేదీ2122025 మధ్యాహ్నం మూడు గంటల వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 30 నిమిషాలకు టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. మిగతా వివరాలు కార్యాలయం పని దినములలో సంప్రదించగలరు.

## ఎన్టీ రామారావు పెట్టిన పథకాలే నేటికీ కొనసాగుతున్నవి

**- సత్తుపల్లి నియోజకవర్గం నా జీవితాన్ని మార్చేసింది**

**- మంత్రి తుమ్మల**

**కల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త:**


స్వర్గీయ ఎన్టీ రామారావు పెట్టిన పథకాలే నేటికీ కొనసాగుతున్నవని , సత్తుపల్లి నియోజకవర్గం నా జీవితాన్ని మార్చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కల్లూరు మండలంలోని దారుగా బంజరు లో సోమవారం ఎన్టీఆర్ విగ్రహాన్ని నందమూరి రామకృష్ణ తో కలిసి తుమ్మల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన నాయకుడు ఎన్టీరామారావు అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ద్వారానే బడుగు, బలహీన వర్గాలకు అధికారం వచ్చిందన్నారు. ఎన్టీ రామారావు శిష్యుడుగా 1982 సంవత్సరం నుండి నేటి వరకు కొనసాగుతున్నానని, 11సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం వచ్చిందన్నారు. జిల్లాలో తాను చేసిన అభివృద్ధి పనులే 40 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంకా తాను రాజకీయాల్లో కొనసాగటానికి కారణమయ్యాయని ఆయన చెప్పారు. కేవలం ఎన్టీ రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ అభిమానులను కోరారు. దారుకాబంజరు నందమూరి అభిమానులు, ఎస్కే ఖాదర్, కొంగర రామకృష్ణ, ఉన్నం రాజా, చావా వెంకటేశ్వరరావు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



దయానంద్, ఆంధ్రప్రదేశ్లోని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు, తెలంగాణ రాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ ఇన్చార్జి టిడి జనార్ధన్, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ రామనాథం, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, పొగాకు జయరాం, కేతినేని హరీష్ , చెరుకూరి రాజేశ్వరరావు ప్రసంగించారు. టిడిపి సీనియర్ నాయకుడు జాస్తి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మందడపు శేఖర్ ఎస్కే షమీ, మందడపు సుమంత్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మట్టా దయానంద్

**కల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త**



కల్లూరు మండలం, నారాయణపురం గ్రామంలో సోమవారం జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## కాటేపల్లి కిరణ్ ని పరామర్శించిన మువ్వా

**కల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త**

కల్లూరు: మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ ని సోమవారం టిజిఐడిసి చైర్మెన్ మువ్వా విజయ్ బాబు ఆరోగ్య రీత్యా పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగింది.




## లేబర్ కోడ్ల రద్దుకు ఐఎన్టీయూసీ పోరాటం...

**- బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్**

**సత్తుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:**



సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనలతో సత్తుపల్లి లో సింగరేణి ఐఎన్టీయూసీ యూనియన్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని , కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల తో పాటు సింగరేణి ఐక్య కార్మిక సంఘాలు మన సింగరేణి సంస్థను , కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి చేసే పోరాటాలు , నిరసన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ఐఎన్టియుసి నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొని జాక్ కార్యాచరణను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్పిలుపునిచ్చారని ఆయన తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చడం వల్ల కార్మికులకు అనేక ఇబ్బందులు కలుగుతాయని ఈ కోడ్ లు అమలులోకి వస్తే కార్మిక సంఘాల ఉనికి కోల్పోవడమే కాక కార్మికులు సమ్మె హక్కు కోల్పోవడం , పని గంటల పెంపు , ఉద్యోగ భద్రత కోల్పోవడం తో పాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని క్రాంతి కుమార్ తెలియజేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతి కార్మికుడు తన హక్కులను కాపాడుకోవడం కోసం తను పనిచేసే సంస్థను కాపాడుకోవడానికి ముందు వరుసలో ఉండి ఐక్య కార్మిక సంఘాల పిలుపుమేరకు ప్రతీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు , ఆర్గనైజింగ్ సెక్రటరీలు , వివిధ కమిటీ నాయకులు , ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న టిజిఐడిసి చైర్మెన్ మువ్వా

**కల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త**



కల్లూరు మండల పరిధిలో దారుక బంజర్ నందు జరుగుతున్న తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, నటసార్వభౌమ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ లో ఎన్టీఆర్ కుమారులు హరికృష్ణ, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తో కలసి టిజిఐడిసి చైర్మెన్ మువ్వా విజయ బాబు పాల్గొని అన్నగారి గొప్పతనం, కీర్తి ప్రతిష్టల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన కమిటీ సభ్యులకు ప్రత్యేకం గా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# నిషేధిత గడ్డి మందులపై తనిఖీలు శూన్యం!!

### ఫెర్టిలైజర్ షాపులలో విచ్చలవిడిగా గడ్డిమందులు అమ్మకం!!

### తనిఖీలల్లో వ్యవసాయ శాఖ అధికారులు విఫలం!?


*తిరుమలాయపాలెం, నవంబర్ 24(ప్రభాత వార్త)*

వ్యవసాయ అధికారులు నిరక్ష్యంతో యువకులు, రైతులు,మహిళలు మరియు పశువులతో సహా ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు రైతులు పండించిన పంటలకు మందులు పిచికారి చేసి నష్టపోతున్నారు.ఇంత జరుగుతున్న మండల వ్యవసాయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.తిరుమలాయపాలెం మండలంలో ప్రభుత్వ నిషేధిత గడ్డి మందు ఫెర్టిలైజర్ షాపుల్లో విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయి.ఒకపక్క గడ్డి మందు విక్రయించకూడదనే ప్రభుత్వ నిబంధనలు ఉన్నపటికీ వాటిని తుంగలో తొక్కుతూ, ఎవరికి ఏమి అయితే మాకేంటి మాకు ధనార్జనే ధ్యేయం అంటూ యదేచ్చగా రైతులకు గడ్డి మందులు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారు.మండలంలో సుమారు 42 మంది పురుగు మందుల డీలర్లు ఉన్నారు.ఇందులో కొందరు గుంటూరు నుండి!!!ఫ్లాంటా ప్రొడక్ట్స్ అనే బయో కంపెనీ మందులు తెచ్చి రహస్య ప్రదేశాలలో వాటిని అనధికారికంగా నిల్వ ఉంచుతున్నారు.ఆ తర్వాత మార్కెట్లో డీలర్లు అధిక ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.నియంత్రించాల్సిన అధికారులు గాడి తప్పి భారీగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దీంతో నిషేధిత మందులను ఫెర్టిలైజర్ షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నట్టు చెబుతున్నారు.గడ్డి మందు అసలే విషపూరితమైనది.మండల పరిధిలోని ఎవరికి పడితే వారికి గడ్డి



మందులను విక్రయించడంతో గడ్డి మందు సేవించి రైతులు,యువకులు ఇలా అనేక మంది తమ ప్రాణాలను కోల్పోయి నమ్ముకున్నవారిని ఒంటరి వాళ్లను చేసుకున్నారు.అంతే కాకుండా దీనిని పిచికారి చేసిన తర్వాత పంట వ్యర్థాలను తిని గొర్రెలు,మేకలు,పశువులు చనిపోయిన దాఖలాలు కూడా చాలా ఉన్నాయి.గతంలో రాజారం గ్రామంలో!!!పిచికారి చేసిన పంట వ్యర్థాలను తిని వందల సంఖ్యలో గొర్రెలు మరణించాయి.ఇటీవల బచ్చోడు గ్రామంలో ఒక రైతు గడ్డిమందు పొలానికి పిచికారి చేయడంతో చేతికొచ్చిన రెండు ఎకరాల వరి పూర్తిగా ఎండిపోవడంతో రైతుకు తీరని నష్టం వాటిల్లిందన్నారు.రఘునాథపల్లి గ్రామంలో ప్రతి ఏటా పంట నష్టం రావడంతో ఒక యువ రైతు గడ్డి మందు సేవించి మరణించాడు.ఇలా ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్న ఫెర్టిలైజర్ షాపుల నిర్వాహకులపై అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అంతేకాకుండా మండల పరిధిలోని కొన్ని నర్సరీల్లో నకిలీ విత్తనాలతో మిరప నారు అమ్ముతూ రైతులను దెబ్బతీస్తున్నారన్న ఆరోపణలున్నాయి.నిషేధిత మందులు,విత్తనాలు ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న, ఇప్పటివరకు జరిగిన తనిఖీల్లో నకిలీ విత్తనాల, ఎరువులు, రశీదులు, నిల్వలు, బిల్లు పుస్తకాలు వంటివి గుర్తించక పోవడం ఈ ఆరోపణలకు బలాన్ని చేకురుస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి ఫెర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.








## పాఠశాల గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

### ఎంఈఓ బాలిన చలపతిరావు వెల్లడి

*నేలకొండపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలోని గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు వెల్లడించారు. సోమవారం రాజేశ్వరపురం ఉన్నత పాఠశాల



నందు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న గ్రంథాలయాలను ఎలా నిర్వహించాలి అనే అంశం పై ముదిగొండ, నేలకొండపల్లి మండలాల తెలుగు ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలిన చలపతిరావు మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల గ్రంథాలయాన్ని సక్రమంగా సద్వినియోగపరచుకునేలా చూడాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు, ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు సుంతరమోని నాగార్జున, వై. దేవయ్య,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషారావు, కన్నెగంటి వెంకటయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ సహకార సంఘాలకు చేప పిల్లల పంపిణీ.

*తిరుమలాయపాలెం, నవంబరు 24 ( ప్రభాత వార్త)*

మత్స్యశాఖ కార్మికుల బలోపేతం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమం సోమవారం తిరుమలాయపాలెం మండలంలో నిర్వహించబడింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల మత్స్యశాఖ సభ్యులు ఓరా వెంకటేశ్వర్లు, తురక వేణు, కృష్ణల ఆధ్వర్యంలో జల్లేపల్లి మత్స్యశాఖ సంఘానికి చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒరా వెంకటేశ్వర్లు,తగడబోయిన కృష్ణ, రామనబోయిన వెంకటేశ్వర్లు, రామన బోయిన నరసయ్య,జల్లేపల్లి మత్స్యశాఖ సభ్యులు చింతల వెంకన్న, దడిదల రమేష్, సంకరబోయిన యల్లయ్య, దడిదల అశోక్, పందిరి రమేష్, దువ్వ రాజబాబు, భద్రయ్య, మాల్సూర్ తదితరులు పాల్గొని చేప పిల్లలు పంపిణీ చేశారు.చేప పిల్లల పంపిణీతో జల్లేపల్లి గ్రామంలోని చెరువులలో చేపల ఉత్పత్తి మరింత పెరుగుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చేపల పెంపకాన్ని ఆధునిక విధానాలతో అభివృద్ధి చేయాలని ఎంపీడీవో సూచించారు. గ్రామంలోని మత్స్యకార కుటుంబాల ఆర్థిక పురోగతి కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేయాలని సభ్యులు కోరారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ కోసం సిబ్బంది శ్రమించారు. అధికారులు చేపట్టిన పనితీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.



## కాంగ్రెస్ తోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యం వరం

### మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్

### తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడి

### కోనాయిగూడెంలో భారీగా కాంగ్రెస్ లో చేరిక

### మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి

*నేలకొండపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. కోనాయిగూడెంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు సోమవారం తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను నేలకొండపల్లి, కొనాయిగూడెం, కొరట్లగూడెం, అమ్మగూడెం, రాజేశ్వరపురం, మంగాపురంతండా తదితర గ్రామాలలో మహిళలకు తుంబూరి దయాకర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధిని కోరుకునే వారు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని చెప్పారు. మునుపెన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్ లు మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, పెంటమళ్ల పుల్లమ్మ, కాంగ్రెస్ నాయకులు మైసా శంకర్, నంబూరి రామారావు, లక్కం ఏడుకొండలు, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, మేళ్లచెరువు నాగేశ్వరరావు, జెర్రిపోతుల అంజిని, పాకనాటి కన్నారెడ్డి, కడియాల నరేష్, అడపాల రామారావు పాల్గొన్నారు.





# కాకతీయ రాజులు.. నడయాడిన ప్రాంతం ఇది..!



**నిలువెత్తు పచ్చని గుట్టలపై "అపురూప సౌందర్యం"**

**నాటి చరిత్రకు ఆనవాలుగా "బేతాళపాడు కోటగుట్ట"**

**ఆరాధ్య దైవంగా పూజలందుకుంటున్న "సోమన్న స్వామి"**


**పర్యాటకంగా అభివృద్ధిని కోరుకుంటున్న ప్రజానీకం**





**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 24**

కాకతీయ రాజులు నడయాడిన ప్రాంతం అది. రాజుల కాలం నాటి చరిత్రకు ఇక్కడ నేటికీ ఆనవాళ్లు ఉన్నాయి. టేకుల్లపల్లి, కారేపల్లి, జూలూరుపాడు అటవీ రేంజి ఉత్తమమైన అటవీ ప్రాంతం చుట్టూ విస్తరించి ఉంది. ఈ ప్రాంతంలోని నిలువెత్తు బేతాళపాడు గుట్ట, సోమన్న గుట్టలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. బేతాళపాడు గుట్టలపై కాకతీయ రాజులు నాడు పెద్ద బండరాళ్లతో కట్టిన కోటలు, సొరంగాలు నేటికీ దర్శనమిస్తుంటాయి. పక్కనే ఉన్న సోమన్న గుట్ట కూడా చాలా ఎత్తులో ఉంటుంది. ఈ గుట్టల్లో బిల్లుడు, కొడిశ, అడవి వేప, వెదురు, నారేప వృక్ష సంపదతో నిండి ఉంటుంది. సుమారు ఐదు కిలోమీటర్ల మేర వరుసగా విస్తరించి ఉన్న ఎత్తైన నిలువు గుట్టలు దట్టంగా ఉన్న చెట్ల కారణంగా ఎటు చూసినా పచ్చని వాతావరణం ఆహ్లాదాన్ని నింపుతోంది. కాకతీయుల కాలం నుంచే సోమన్న గుట్టపై ఉన్న సోమలింగేశ్వర స్వామి ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవంగా పూజలు అందుకుంటున్నాడు. బేతాళపాడు నిలువెత్తు కోటగుట్టల సమాహారంలోనే ఒకటిగా సోమన్న గుట్ట పేరు గడించింది. సోమలింగేశ్వర స్వామిని ఈ ప్రాంతవాసులు అందరూ సోమన్న స్వామిగా పిలుచుకుంటారు. ఎత్తైన గుట్టపై కొలువుదీరి ఉండటంతో ఆ గుట్టలను కూడా సోమన్న గుట్టలుగా పిలుస్తుంటారు. ఆ కాలంలోనే గుట్టలపై సోమన్న స్వామి శిలా విగ్రహం ఆ ప్రాంత ప్రముఖులకు దర్శనం ఇవ్వటంతో, నాటి నుంచి అక్కడే దైవానికి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తుంటారు. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా ఈ ప్రాంత ప్రజలు సోమన్న స్వామిని ఆరాధిస్తారు. ఎత్తయిన గుట్టలపై దట్టమైన అడవిలో పచ్చని చెట్ల కింద కొన్నేళ్లపాటు ఉన్న సోమన్న స్వామికి గుడి కూడా లేదు. ఆ తర్వాత భక్తులు, ప్రజలు గుట్టపైనే సోమన్న స్వామికి చిన్న గుడిని నిర్మించారు. గుడితో పాటు పక్కనే ఎత్తైన గుట్టలపై నుంచి బండ రాళ్ల నడుమ కిందికి జాలువారుతున్న జలపాతాలు సందడి చేస్తుంటాయి. మండే ఎండాకాలంలో సైతం సోమన్న గుట్ట వద్ద నీళ్లు ప్రవహిస్తుంటాయి. సోమన్న గుట్టకు దిగువన పెద్దమ్మ తల్లి ఉంటుంది. సోమన్న స్వామికి భక్తులు పాల పొంగళ్ళు మాత్రమే నైవేద్యాలుగా సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. పెద్దమ్మ తల్లి వద్ద మేకలు, కోళ్ల బలిహరణ ఇచ్చి భక్తులు పూజలు చేస్తుంటారు. మహాశివరాత్రి పర్వదినం వస్తుందంటే చాలు, సోమన్న గుట్ట ప్రాంతం ఆధ్యాత్మికంగా మారిపోతుంది. వారం రోజుల ముందు నుంచే సోమన్న స్వామి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతారు. మహాశివరాత్రి పర్వదినం రోజున దైవ కల్యాణాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో మహాశివరాత్రి నాడు జాతరను తలపిస్తోంది. కాకతీయ రాజుల చరిత్ర కలిగిన ప్రాంతం, రాజుల కాలం నాటి ఆనవాళ్లు, ప్రకృతి ప్రసాదమైన నిలువెత్తు గుట్టల పచ్చని సుందర వాతావరణం, ఆరాధ్య దైవమైన సోమన్న స్వామి ఆలయంతో ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాన్ని పర్యాటకంగా మార్చాలని బేతాళపాడు ప్రాంతానికి చెందిన ప్రముఖులు కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కానీ పాలకులు, పాలక ప్రభుత్వాలు నిరక్ష ్యంగా వ్యవహరిస్తుండటంతో కార్యరూపం దాల్చడం లేదు. గత ప్రభుత్వ హయాంలో ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలో లక్షల రూపాయల ఖర్చు చేసి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. అప్పుడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఉన్న గుగులోతు రాందాస్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా అటవీ ప్రాంతంలో ఉన్న సోమన్న గుట్ట వద్ద పల్లె ప్రకృతి వనాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అంతేగాక ప్రాముఖ్యత కలిగిన బేతాళపాడు గుట్టల సుందరమైన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆయన జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి కూడా పలుమార్లు వినతి పత్రాలను అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాకతీయ రాజుల కాలం నాటి చరిత్రకు ఆనవాలుగా ఉన్న బేతాళపాడు, కోటగుట్ట, సోమన్న గుట్టల ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రజానీకం విజ్ఞప్తి చేస్తుంది.





---

# మా భూమి చూపించండి సారూ...!

**పట్టాలో భూమి, క్షేస్థాయిలో మాయం**

**తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు దంపతులు ఆందోళన**

**తహసిల్దార్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద నేల పై పడుకుని బాధిత రైతు వినూత్న రీతిలో నిరసన**





**నేలకొండపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త**

పట్టాదారు రికార్డులో ఉన్న తమ భూమి ఎక్కడుందో చూపించాలని రైతు దంపతులు సోమవారం నేలకొండపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయం ప్రధాన ద్వారం కు బాధిత రైతు అడ్డుగా పడుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన కొలిపాక రామదాసు, భారతమ్మ దంపతులకు సర్వే నెంబర్ 229 లో 2 ఎకరాల 36 కుంటల భూమి ఉంది. ఇందుకు సంబంధించిన రికార్డులు ఉన్నాయి. కానీ క్షేత్ర స్థాయిలో భూమి దాదాపు 36 కుంటల భూమి తక్కువగా ఉందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. తమకు చెందిన 2.26 ఎకరాలకు హద్దులు నిర్ణయించాలని బాధితులు మండల, జిల్లా అధికారులను పలుమార్లు కలిసి గోడు వినిపించారు. అయినా, అధికారులు స్పందించకపోవటంతో చివరకు హైకోర్టు ను కూడ సదరు దంపతులు ఆశ్రయించారు. సర్వే చేసి క్షేత్ర స్థాయిలో భూమిని చూపించాలని న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. ఈ మేరకు గతంలో జిల్లా సర్వేయర్, అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించారు. కానీ న్యాయం జరగలేదు. దీంతో బాధితులు తమకు వెంటనే న్యాయం చేయాలని కోరుతూ నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ప్రధాన ద్వారంకు బాధిత రైతు అడ్డుగా పడుకుని విన్నూత రీతిలో నిరసన వ్యక్తం చేశారు. తమకు మా భూమి ని అప్పగించే వరకు ఆందోళన చేస్తామని సదరు బాధిత దంపతులు హెచ్చరించారు. కార్యాలయం అధికారులు వచ్చి తహశీల్దార్ రాగానే సమస్య ను వివరించండి అని నచ్చ చెప్పటంతో ఆందోళన విరమించారు. ఈ విషయమై నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లును వివరణ కోరగా భూమికి సంబంధించిన 36 కుంటల భూమి గువ్వలగూడెంముజ్జుగూడెం రహదారి నిర్మాణంలో కలిసిందని సర్వేయర్ లు నివేదికను అందజేశారని తెలిపారు.

## నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలి:

## ఐకెపి ఏపిఎం కలకోట సంపత్ కుమార్.

తిరుమలాయపాలెం నవంబర్ 24 (ప్రభాత వార్త)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో సూర్య వివో, గులాబీ వివో ఆధ్వర్యంలో నగదు రహిత లావాదేవీల సభ్యురాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకెపి ఏపిఎం కలకోట సంపత్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇందిరా క్రాంతి స్వయం సహాయక సభ్యురాళ్లకు ఎన్నో ఆర్థిక వెసులుబాటు కల్పిస్తుందని, స్వయం సహాయక



సభ్యురాలు అయున్నట్లయితే వారికి చిరు వ్యాపారాలు నిర్వహించు కోవడానికి ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనంతగా బ్యాంకు లింకేజీల ద్వారా ప్రతి సభ్యురాలు కి రెండు లక్షల రూపాయలు అందే విధంగా చూస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా తిరుమలాయపాలెం ఇందిరా క్రాంతి మండల సమైక్య పనిచేస్తుందని అన్నారు. ప్రతి స్వయం సహాయక సభ్యురాలు నగదు రహిత లావాదేవీలు నిర్వహించుకోవాలని, ఆన్లైన్ చెల్లింపులు అలవాటు చేసుకోవాలని దీని ద్వారా బ్యాంకులకు వెళ్లవలసిన అవసరం ఉండదని తెలిపారు. ప్రతి సభ్యురాలు గ్రూపులను మంచిగా నడిపినట్లైతే వ్యక్తిగత బ్యాంకు ఖాతా ఉన్నవారికి ఇన్సూరెన్సు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి వెంకన్న, సీఆర్పీలు సౌజన్య, మోనిక, వసుమతి, ఎస్బిఐ బ్యాంక్ ఇన్సూరెన్స్ పాలసీ అధికారి కిరణ్, వివోఏలు మేకల కృష్ణవేణి, గోపోజు ఉపేంద్ర ఓబి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన

## కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్.

తిరుమలాయపాలెం నవంబర్ 24 (ప్రభాత వార్త)



ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ వారి అభివృద్ధి కోసం నిరంతరం సేవ చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం లబ్దిదారులకు 42 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ నిరుపేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేస్తూ

## ప్రాథమిక విద్య లోనే ఆంగ్లభాషపై పట్టు సాధించాలి.

### ప్రీ ప్రైమరీ స్కూల్ లను పరిశీలించిన జడ్పీ సీఈఓ దీక్షారైన

తిరుమలాయపాలెం, నవంబర్ 24 (ప్రభాత వార్త)

ప్రాథమిక విద్యలోనే విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధించాలని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా చూడాలని ఉన్నతమైన



విద్యను అందించే విధంగా మండల విద్యాశాఖ అధికారికి ప్రత్యేక సూచనలు చేసిన జడ్పీ సీఈవో దీక్ష రైనా. మండల పరిధిలోని పిండిప్రోలు తిరుమలాయపాలెం ప్రీ ప్రైమరీ స్కూల్ లను ఆమె పరిశీలించి ఎవరీ చైల్డ్ రీడ్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతూ స్వయంగా బ్లాక్ బోర్డుపై ఆంగ్ల భాష పై విద్యార్థులకు ఉన్న పట్టును పరీక్షించారు. అంగన్వాడి నుండి ప్రీ ప్రైమరీ స్కూల్ కు విద్యార్థి వచ్చిన వెంటనే ఆంగ్ల భాషను సులభమైన పద్ధతిలో నేర్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ బానోత్ ప్రవీణ్, మండల అభివృద్ధి అధికారి ఎస్కె. సిలార్ సాహెబ్, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత రాణి, జి లీలమ్మ ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్పెక్టర్ మేకల భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారావుకు జాతీ పురస్కారం

## అభినందించిన డాక్టర్ చందన, వైద్య సిబ్బంది



కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణారావు పురస్కారం అందుకున్నారు. విజయవాడలో మల్లెతీగ సాహితీ సంస్థ, జాతీయ సాంస్కృతిక ఉత్సవాలలో కృష్ణారావు పాల్గొని "అష్ట దిక్పాలకులు మన పాత్రికేయులు" అన్న కవితా గానాన్ని వినిపించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీశ చేతుల మీదుగా పుర స్కారం అందుకోవడం జరిగింది. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జాతీయ స్థాయిలో నవంబర్ 22, 23 తేదీలలో నిర్వహించిన ఈ సాహితీ సాంస్కృతిక ఉత్సవాలలో సుమారు 300 మంది కవులు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి హాజరయ్యారు. మల్లెతీగ సాహితీ సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ, కోహెన్స్ సంస్థ సురేశ్ నిర్వహణలో జిల్లా సాంస్కృతిక శా ఖ ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిశా యి. కొత్తపల్లి కృష్ణారావు కు జాతీయ స్థా యిలో ఈ సత్కారం అందుకోవడం అభినందనీయమని కామేపల్లి పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందన, హెచ్ ఇ వో కె. వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ రాధాకృష్ణ, స్టాఫ్ నర్స్ పుష్పలత అన్నారు. కృష్ణారావు వును అభినందించారు.

## కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం



కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:

కోటి మంది మహిళలను సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కోటేశ్వరులను చేయడ మే లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేక ల మల్లి బాబు యాదవ్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బి. రాంబాబు, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చ కాయల వీరభద్రం, ధనియాకుల హను మంతరావు అన్నారు. కామేపల్లి రైతు వేదికలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళా సంఘాలకు ఇందిరమ్మ మహి ళా శక్తి చీరలను పంపిణీ చేశారు. అదే విధంగా కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభ లో వారు ప్రసంగించారు. పేద, బడుగు, బ లహీనవర్గాల ప్రజల జీవితాలు కాంగ్రెస్ పార్టీతోనే మారుతాయి అని రాష్ట్రంలో ఇం దిరమ్మ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని అ న్నారు. ప్రజలు ఆశించినట్లుగానే పేదలం దరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నాం అన్నా రు. అర్హులందరికి రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు వంటి సంక్షేమ ప థకాలు అమలు చేస్తున్నాం అని పేర్కొ న్నారు. గత పాలనకు ఈ ప్రభుత్వ పాలన కు తేడాను ప్రజలు గమనించాలని కోరారు. కోటి మంది మహిళలను కోటి శ్వర్లను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో పని చేస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలో పేతం చేసేందుకు మహిళ



సంఘాలకు వడ్డీ లేని ఋణాలు, మహిళ సంఘాలకే స్వయం ఉపాధి అవకాశం ప్రజా ప్రభు త్వం కల్పిస్తుందని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు జిల్లా మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మన ప్రాంత అభివృద్ధి కోసం కొత్తగూడెం లో హెల్త్ యూనివర్సిటీ ఏర్పా టు చేయనున్నారని తెలిపారు. డిసెంబర్ 2వ, తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయను న్నారని తెలిపారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించి అభివృద్ధిని కొనసాగించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధు సూదన్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి. రవీందర్, మండల వ్యవసా య శాఖ అధికారి బి. తారాదేవి, ఏపీఎం వెంకట రామారావు, ఏపీవో అద్దంకి శ్రీరాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిం జల నరసింహారెడ్డి, మార్కెట్ కమిటి డైరె క్టర్లు గుగులోత్ గబ్రు, మాళోత్ బావుసింగ్, మాజీ ఎంటిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాధ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం. సరిరాం నాయక్, జిల్లా నాయకులు షేక్ ఫత్తే మహ్మద్, అజ్మీరా రాందాస్, దొడ్డి గర్ల సుందరం, భూక్య సీతారాములు, భూక్య సుమన్, దేవేండ్ల రామక్రిష్ణ పాల్గొన్నారు.

## స్థానిక రిజర్వేషన్లు శాస్త్రీయ బద్ధంగా లేవు

## -జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

స్థానిక ఎన్నికల కోసం హడావుడిగా ప్రకటించిన రిజర్వేషన్లు శాస్త్రీయ బద్ధంగా లేవని, రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మాదన్నపేట గ్రామంలో అనుమాల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అందుకోసం తమ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఉన్నాయని కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆచరణలో విఫలమై బీసీలకు తీరని ద్రోహం చేశాయని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశం కోర్టులో ఉండగానే ఎటు తేలకుండానే ఎన్నికలకు వెళ్లడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు కొన్నిచోట్ల ఎస్టీ జనాభా

## కల్తీ ఆహార వస్తువులు విక్రయిస్తే చర్యలు

నేలకొండపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:

కల్తీ ఆహార నిత్యవసర వస్తువులు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆహార తనిఖీ జిల్లా అధికారి ఆర్. కిరణ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం నేలకొండపల్లి నందు వివిధ దుకాణాల్లో ఆయన విస్తృతంగా తనిఖీ చేశారు. పలు దుకాణాలలో బెల్లం, మంచినూనె ఇతర ఆహార వస్తువులను పరిశీలించారు. పలు శాంపిల్స్ ను సేకరించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ కల్తీ ఆహార వస్తువులు విక్రయించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా కల్తీ వస్తువులు ఉన్నట్లు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని ఆయన చెప్పారు.. శాంపిల్స్ సేకరించిన వాటికి సంబంధించి ల్యాబ్ నుంచి 14 రోజులలో నివేదిక వస్తుందని, రిపోర్ట్ ఆధారంగా కేసులు ఉంటాయయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ అమృతశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం



## మాల ధారణం..నియమాల తోరణం..అంటూ..

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని కొలిచే దీక్షలు.

*ఏన్కూరు, నవంబర్ 24, ప్రభాత వార్త*

:మాల ధారణం..నియమాల తోరణం..అంటూ అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వా మిని కొలిచే దీక్షలు..కఠిన నియమ నిష్ఠలతో నలబై ఒకటి రోజులు పాటు మండల దీక్షలు చేసి తమకు తాము శాంతి మూర్తులుగా..ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకు నే గొప్ప అవకాశం మాలధారణం వలన కలుగుతుంది.ప్రతిరోజు తెల్లవారుజామునే నిద్రలేచి..బ్రహ్మ ముహూర్తములో చన్నీటి స్నానం చేయడం..కటిక నేలపై నిద్రపోవడ ము..నల్లని దుస్తులు ధరించి.పాద రక్షలు లేకుండా



నడవడం..అన్ని రకాల అలవాట్ల ను వదిలేసి పరిశుద్ధమైన మనసుతో..హరిహర సుతున్ని శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి పూజిస్తే మంచి జరుగుతుందని మాలదారుల నమ్మకం.అయ్యప్ప స్వామి దేవాలయం..ఎక్కడ ఉంది.. కేరళ రాష్ట్రంలోని పత్తినం తిట్ట జిల్లాలో



సహ్యాద్రి పర్వతశ్రేణుల్లో శబరిమల అయ్య ప్ప స్వామి దేవాలయం ఉంది. శబరిమలకు ఎలా వెళ్లాలి..రైల్లో వెళ్లే భక్తులు చెంగనూరు లేదా కొట్టాయం..ఎర్నాకులం..రైల్వే స్టేషన్ లలో దిగి వాహనాల ద్వారా పంపా చేరుకోవచ్చు.కొచ్చి..తిరువనంతపురంలో విమానశ్రయా లు ఉన్నాయి.అక్కడి నుంచి వాహనాల ద్వారా పంపా చేరుకోవాలి.పంపాలో స్నా నం అక్కడ నుంచి కాలినడకన బయలుదేరి సుమారు ఏడు కిలోమీటర్లు నడిచి అ య్యప్ప స్వామిని దర్శించుకోవాలి.పంపా నదిలో మునిగి..ఇరుముడిని ఎక్కడ చూపించాలి.పంపా నదిలో స్నానం ఆచరించి..అక్కడ కనిమల మహాగణపతికి ఇరుముడిని చూ పిస్తారు.ఆ తర్వాత దాదాపు 5.కిలోమీటర్లు ఎత్తున ఉన్న నీలి మలను ఎక్కాలి.అ నంతరం శరం గుత్తికి వెళ్లాలి.ఈ ప్రదేశములోనే తొలిసారి మాలను ధరించిన కన్నె స్వాములు..ఎరుమేలి నుంచి తీసుకువచ్చిన శరీరాలను అక్కడ గుచ్చాలి.తరువా త సన్నిధానంలోకి అడుగు పెడతారు. అప్పటివరకు కొండలు.. కోనలు..దాటుకుం టూ వచ్చిన భక్తులు అయ్యప్ప స్వామి ఆలయం చూడగానే ఆధ్యాత్మిక అనుభూ తికి గురవుతారు.ఇరుముడిని దాల్చిన స్వాములు పవిత్రమైన పద్దు నెట్టాంబడి(1 8 మెట్లు)..మీదుగా దేవాలయాన్నికీ చేరుతారు.ముందుగా ద్వారపాలకులైన కడు త్త స్వామి..కరుప్ప స్వామిలకు కొబ్బరికాయలు కొడతారు.పద్దెనిమిది మెట్లను ఎ క్కి అయ్యప్ప స్వామి సన్నిధానం చుట్టూ ప్రదక్షణ చేసి ఇరుముడిని అయ్యప్ప స్వా మికి నెత్తి మీద ఉంచుకొని చూపించి..ఆలయము నుంచి కిందికి దిగడంతో యాత్ర లోని ప్రధాన భాగం..పూర్తవుతుంది.శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం విశిష్టత..శబరిమల..లేదా శబరిమలై..కేరళ రాష్ట్రంలో గల ఒక ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం.ఇ క్కడ కొలువై ఉన్న అయ్యప్ప స్వామి..హిందువులు ఈయనను హరిహర సుతుడి గా భావించి పూజలు చేస్తారు.ఈ ప్రదేశం పశ్చిమ కనుమలలో నెలకొని ఉంది.కేరళ లోని పత్తినం తిట్ట జిల్లాలో సహ్యాద్రి..పర్వత శ్రేణుల ప్రాంతం క్రిందకు వస్తుంది.స ముద్రం మొత్తం నుంచి సుమారు 3000 అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు.ప ద్దెనిమిది కొండల మధ్య ఈ అయ్యప్ప స్వామి గుడి కేంద్రీకృతమై ఉంటుంది.ఇక్కడి కి యాత్రలు నవంబర్ లో ప్రారంభమై జనవరి నెలలో ముగిస్తాయి.ఇక్కడికి దక్షి ణాది రాష్ట్రా ల నుంచే కాక..ఇతర రాష్ట్రాల నుంచి..విదేశాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్య లో తరలివస్తారు.మండల పూజా నవంబర్ (17వ తేదీ)..మకర విళ్లక్కు జన వరి( 14వ) తేదీ ఈ యాత్రలో ప్రధాన ఘట్టాలు.అయ్యప్ప స్వామి మాల ధారణ..శబరిమలై వెళ్లడం కోసం..కార్తీక మాసం ముందు నుంచి ప్రతి ఒక్కరు దీక్ష తీసుకుం టారు.ఆరోజు నుంచి నల్లనిబట్టలు ధరించి..బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ..ఏకభుక్తం ఉం టూ నియమాలను పాటిస్తారు.అలాగే దీక్ష సమయంలో అందరిని అయ్యప్ప స్వా మిగా భావించారు.మండల కాలం అంటే నలబై ఒక్కటి రోజులు పాటు..అయ్యప్ప స్వామి దీక్షను పూర్తిచేసుకుని ఇరుముడిని కట్టుకొని శబరిమలకు వెళ్లాలి. అయ్యప్ప స్వామి..శబరి యాత్ర..ఇరుముడిని తలపై పెట్టుకుని..శబరి యాత్ర చేయవలసి ఉంటుంది.ఎరుమేలి నుం చి అసలు యాత్ర ప్రారంభమవుతుంది.హైందవ ధర్మాను సారం..దీక్ష చేసిన భక్తులు తొలిత ఇక్కడ ఓవర్ స్వామి..మసీదును దర్శించుకొని పేటతుళ్ల ఆడతారు.ఇక్కడి నుంచి శబరిగిరికి చేరే పెద్ద పాదం..చిన్న పాదం అనే మార్గాలు ఉన్నాయి.చిన్న పాద ము అంటే..ఎరుమేలి నుంచి పంపా తీరం వరకు వాహనాలలో ప్రయాణించి..అక్క డ స్నానం చేసి నీలిమలను అధిరోహిస్తారు.ఇక పెద్ద పాదం అంటే..ఎరుమేలి నుంచి నడుస్తూ దాదాపు 90 కిలోమీటర్లు నడిచి అయ్యప్ప స్వామి కొండకు చేరడం! అక్క డి నుంచి పేరుర్తోడు..కాలై కట్టి..ఆళుదా నది..ఆళు దామేడు..దాటి ఇంజి పెర్తై కోటై చేరుకుంటారు.కళిడం కుంద్రు..నుంచి కరిమల యాత్రకు శ్రీకారం చుడతారు.పెరి యాన పట్టం..చేరియాన పట్టం..పంపాకు చేరుతారు. శబరిమలై అయ్యప్ప స్వామికి నెయ్యాభిషేకం..చిన్న పాదం..పెద్ద పాదం..ఏదైనా యాత్ర ఆద్యంతం..అయ్యప్ప స్వామి శరణు ఘో షతో సాగుతుంది.మండల చిరప్పు..మకర విలక్కు..సమయాలలో ప్రతిరోజు ఉద యం నుంచి..మధ్యాహ్న వరకు అయ్యప్ప స్వామికి నేతితో అభిషేకాలు..జరుగుతు న్టాయి.ఎరిమేలి నుంచి..శబరిమల వరకు జరిగే యాత్ర మకర సంక్రాంతి రోజున తుది ఘట్టానికి చేరుతుంది.మకర జ్యోతి దర్శనం..తిరువాభరణాల ఊరేగింపు అ నంతరం అయ్యప్ప స్వామి మాలధారులు తిరుగు ప్రయాణమవుతుంటారు

# నేడు ఆర్డీవో కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త*

హుజూర్ నగర్ నియోజక వర్గంలోని పాలకవీడు మండలం లో గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల కేటాయింపులో భాగం గా ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీకి కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ఈనెల 25 మంగళవా రం బీసీల కోసం హుజూర్ నగర్ ఆర్డిఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ధూళిపాళ ధనుంజయ నా యుడు బీసీ సంఘాల నాయకు లకు పిలుపునిచ్చారు సోమవా రం ఆయన హుజూర్నగర్ బీసీ హక్కుల సాధన సమితి కార్యాల యంలో ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడు తూ. మండలాన్ని యూనిట్ గా తీసుకొని బీసీలకు 22!! రిజర్వే షన్ కల్పించాల్సి ఉండగా 50!! రిజర్వేషన్ మించకూడదు అన్న సాకుతో అన్ని గ్రామాలలో ఎస్సీ లకు ఎస్టిలకు రిజర్వేషన్లు 50!! వరకు నింపి మిగతా 50 శాతా న్ని జనరల్ చేయటంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ రిజర్వేషన్ విధానం వల్ల బీసీలు మరో 10 సంవత్సరాలు పాలకీడు మండ లం లో సర్పంచ్ అయ్యే అవకా శం లేకుండా చేసిన ఆర్డిఓ పై శాఖపరమైన



చర్యలు తీసుకోవా లని ఆయన డిమాండ్ చేశారు. పాలక వీడు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల నేతలతో పాటు నియోజకవర్గ బీసీలందరూ బీసీలకు సమాన రాజకీయ న్యాయం అందించే రిజర్వేషన్ కోసం అండగా నిలబడాలని కోరారు. పాలకీడు మండల గ్రామ పంచాయతీ రాజకీయ రిజర్వేషన్ కోసం హైకోర్టుకు వెళ్లి రిట్ వేసేందుకు కూడా వెనుకాడ బోమని మొత్తం ఎన్నికల ప్రక్రియ ఆపేందుకు ప్రయత్నిస్తామని ఆ యన ఈ సందర్భంగా హెచ్చరిం చారు. రాష్ట్రంలో ఒకపక్క బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఉద్యమి స్తుంటే మండలంలో ఉన్న రిజర్వేషన్లు ఊడబీకే నిర్ణయం పట్ల ఉద్యమానికి సిద్ధమవుతా మని సిద్ధమవుతామని పాలకీడు రిజర్వేషన్ల విషయంలో జిల్లా కలెక్టర్ కూడా నైతిక బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య రావుల సత్యం, రామిశెట్టి కోటయ్య, శీలం రాంబాబులు ఉన్నారు

## మంత్రి ఉత్తమ్ కృషితో తీరనున్న ట్రాఫిక్ సమస్య

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 24, ప్రభాత వార్త:*

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషితో నియోజకవర్గ కేంద్ర మైన హుజూర్ నగర్ లో రింగ్ రోడ్డు పూర్తయి ట్రాఫి క్ సమస్య తీరుతుందని టి పి సి సి మాజీ జాయిం ట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, మాజీ మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు చావా కిరణ్మయి లు అన్నా రు. సోమవారం కాంగ్రెస్ నాయకులు రింగ్ రోడ్డు పనులను పరిశీ లించి మాట్లాడుతూ దశాబ్దాలు గా హుజూర్ నగర్ పట్టణం లో వాహనాల రద్దీ, ట్రాఫిక్ సమస్య పరిష్కారం కొరకు ఉంచుకొని 2013 సంవ త్సరంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గృహ నిర్మా ణ శాఖ మంత్రి గా రూ 25 కోట్ల తో ఔటర్ రింగ్ రోడ్డు పనులకు కు బడ్జెట్ మంజూరు చేయడం జరిగిందన్నారు. 60 శాతం రోడ్డు పూర్తయిన తరుణం లో 2014 లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికా రం చేపట్టి పనులను నిరక్ష ్యం చే యడం జరిగిందన్నారు. 2023 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి రింగ్ రోడ్డు పను లపై మంత్రి సమీక్ష చేసి మెరుగైన రవాణా సౌకర్యం ప్రజలకు కల్పిం చాలని రూ 5 కోట్లు నిధులు వెంటనే మంజూరు చేసి రింగ్ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారని తెలిపారు. రింగ్ రోడ్డు పనులు 95 శాతం పూర్తి అయ్యాయ ని,కేవలం జంక్షన్ రోడ్లు పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని త్వరలోనే ఆవి కూడా పూర్తి చేసి హుజూర్ నగర్ నగర్ నియోజక వర్గ ట్రాఫిక్ సమస్య ను పూర్తిస్థాయిలో పరిష్క రించి దుమ్ము ధూళీ లేకుండా హుజూర్ నగర్ ను పట్టణాన్ని తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు నియోజకవ ర్గాన్ని రాష్ట్రంలోని అభివృద్ధిలోకి తీసుకెళుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జక్కుల మల్లయ్య, ఎంఎ అబ్దుల్ మజీద్, మన్సూర్ అలీ జక్కుల న్షెబయ్య, గంజి శివ బొడ్డు గోవిందరావు, పోతుల జ్ఞానయ్య, చావా సహదేవరావు, కోల మట్ట య్యా, ముషం సత్యనారాయణ, బెల్లంకొండ వెంకట్ నారాయణ పి.రామ్మూర్తి పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల ఎన్నికలకు యంత్రాంగం సిద్ధం..

**- సర్పంచ్, వార్డుల స్థానాలకు రిజర్వేషన్లు కేటాయింపు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 24:** గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సర్వం సిద్ధమైంది. ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి ముందుగానే రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసుకుంది. మండలంలోని మొత్తం 24 గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డుల స్థానాలకు రిజర్వేషన్ల కేటాయింపు కూడా జరిగిపోయింది. అనంతారం, అన్నారుపాడు, గుండ్లరేవు, గాంధీనగర్, కొత్తూరు, మాచినేనిపేట, మాచినేనిపేట తండా, పాపకొల్లు, సాయిరాంతండా, సూరారం, వెంగన్నపాలెం, వినోబానగర్ గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలు ఎస్టీ జనరల్ రిజర్వు కాగా, బేతాళపాడు, బోజ్యాతండా, చింతలతండా, గుండెపుడి, గురువాగుతండా, జూలూరుపాడు, కాకర్ల, కరివారిగూడెం, కొమ్ముగూడెం, నల్లబండబోడు, పడమట నర్సాపురం, శంభునిగూడెం గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలు ఎస్టీ మహిళలకు రిజర్వ్ అయ్యాయి.

# ప్రజారక్షణ దళంగా జనసేవాదళ్

**- ఎల్డీఆర్ఎఫ్, ఆర్మీ తరహాలో యువతకు శిక్షణ**

**- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త:



ప్రజల రక్షణ దళంగా యువతను సిద్ధం చేసేందుకు జిల్లా వ్యాపితంగా పది కేంద్రాల్లో వాలంటీర్ శిక్షణాతరగతులు నిర్వహించి శిక్షణ ఇస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం సాధన క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల స్థాయి వాలంటీర్ జనసేవాదళ్ శిక్షణా తరగతులను సోమవారం అయన ప్రారంభించారు. శిక్షణాతరగతుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు ఆలోచన నుంచి పుట్టిందే ఖిజనసేవాదళ్ఖిఅని, విజయవాడ నగరంలో హెచ్చుమీరిన రౌడీ మూకలను అదుపు చేసి ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు రక్షణ కల్పించేదుకు ఖిజనసేవాదళ్ఖికు అంకురార్పణ చేశారని, ఈ దళం రాష్ట్ర, జాతీయ స్థాయిలో విస్తరించి సేవాకార్యక్రమాల్లో పాల్గొంటోంది తెలిపారు. జనసేవాదళ్ను ప్రజల రక్షణకు అంకితం చేసే దళంగా మరింతగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలు ఆపదలో ఉన్న సందర్భాల్లో, విపత్తుల సమయంలో ముందుండి సహాయం చేసే విధంగా యువతకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో శిక్షణ పొందిన సభ్యులు ప్రజలకు అండగా నిలిచేలా సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సిపిఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా భారీ బహిరంగ సభ, కవాతును విజయవంతం చేయడానికి భద్రాద్రి జిల్లాలోనుండి మూడు వేల మందిని జనసేవాదళ్ దళంగా తయారుచేస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో క్రమశిక్షణ, సేవాభావం, విపత్తుల నిర్వహణ, ప్రజా భద్రత వంటి అంశాలను ముఖ్యంగా బోధిస్తున్నామని చెప్పారు. ఎల్డీఆర్ఎఫ్, మిలిటరీ, ఆర్మీ దళాల శైలిలోనే కఠినమైన శిక్షణా విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ కార్యక్రమాలు, బహిరంగ సభలు, శాంతి భద్రతల నిర్వహణ కూడా జనసేవాదళ్ బాధ్యతలేనని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్య శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, కె రత్నకుమారి, యాండ్ర మహేష్, మునిగడప పద్మ, మంద నిర్మల తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయి శిక్షకులు మురళి, జిల్లా శిక్షకులు భూక్యా శ్రీనివాస్ శిక్షణా తరగతులు నిర్వహించారు.

# అంతోటి వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం...

**బోనకల్, ప్రభాతవార్త:** మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో బోనకల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు, అంతోటి వెంకటేశ్వర్లు ను ఘన సన్మానం చేశారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, అంతోటి వెంకటేశ్వర్లు కుటుంబం సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, అంతోటి కుటుంబ సహకారంతో అనేక కుటుంబాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు.



మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ ప్రతినిధులు అంతోటి శివకృష్ణ తండ్రి అంతోటి వెంకటేశ్వర్లును అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, స్వేరోస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు

**- పేదల సంక్షేమం కోసమే ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుంది**

**- గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రజాపాలన ప్రధాన లక్ష్యమని చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ చీరలను వారి ఇరువురు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు చీరలు, పంపిణీ చేస్తూ అందరి మన్ననలను అందుకుంటుందన్నారు. ప్రజా సంక్షేమాన్ని కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు రాబోయే స్థానిక సంస్థల్లో ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కేశబోయిన నరసింహారావు, చాపలమడుగు లక్ష్మణ్, బుంగ శ్రీను, బడుగు శంకర్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, చాపలమడుగు



రాములు, మనోహర్, అన్వర్, శెట్టిపల్లి కృష్ణయ్య, పుల్లయ్య, బడుగు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

**- ఈ నెల 25,26న జాతీయ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు**

**- విలేఖరుల సమావేశంలో జాక్ నాయకులు**

కొత్తగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త:



కార్మికుల హక్కులను కాలరాసేందుకు, భారత పారిశ్రామిక రంగాన్ని దేశ, విదేశీ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడీ శక్తులకు ఎదురు లేకుండా చేయడానికే కేంద్ర ప్రభుత్వం నూతనంగా 4లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని కార్మికసంఘాల నాయకులు మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని శేషగిరిభవన్ లో కార్మిక నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి, 4 చట్ట స్వభావం లేని కోడ్లుగా మార్చడాన్ని సింగరేణి కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయన్నారు. కొత్త చట్టాలను రద్దు చేసి పాత 29 చట్టాలనే కొనసాగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలన్నీ ధర్నాలు, ఆందోళనలు, సమ్మెలు చేసినా కేంద్రం పెడచెవిన పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారుల కోసమే కేంద్రం పనిచేస్తుందని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ కోడ్ లను అనుమతించమని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష యూనియన్ ల ఆధ్వర్యంలో ఈ నెల 25న అన్ని గనుల డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, ఈ నెల 26 ఉదయం జిల్లా కలెక్టర్లకు మెమోరాండాలు ఇవ్వడం, అదే రోజు సాయంత్రం సింగరేణి వ్యాప్తంగా అన్ని జీ ఎం కార్యాలయాల ముందు ధర్నా చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నిరసన కార్యక్రమాలకు అన్ని సంఘాల కార్యకర్తలు, నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటియుసి, ఐ ఎన్ టి యూ సి, సీ ఐ టీ యూ, టీ బీ జీ కే ఎస్ ముఖ్య నాయకులు సారయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, వీరస్వామి, గట్టయ్య, ఎర్రగని కృష్ణయ్య, హుమాయూన్, సందబోయిన శ్రీనివాస్, నాయకులు నరసింహ రావు, పీతాంబరం, కాపు కృష్ణ, వెంకటేశ్వర్లు, హుమాయూన్, ఆల్బర్ట్, తుమ్మ శ్రీను, ఐలయ్య, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకు ఐక్య ఉద్యమాలు చేపడతాం...

**- టిఎస్యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు**

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే ఉపాధ్యాయులకు బకాయిలను చెల్లించి.టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శాతం గణనీయంగా పడిపోతూ...పాఠశాలలు మూతపడే పరిస్థితులు నెలకొంటున్నాయని.బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే స్థితి ఉందని.టిఎస్యుటిఎఫ్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు అన్నారు.అన్నపురెడ్డిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు,గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల,కస్తూర్బా పాఠశాల,మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను సోమవారం సందర్శించి.ఉపాధ్యాయులతో సమావేశమైయ్యారు.అనంతరం మల్లెంపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హతపరీక్ష(టెట్)నుండి మినహాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం విద్య వ్యవస్థను బలోపేతం చేయడానికి బదులు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టడంతో ప్రభుత్వ పాఠశాలలు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద కుటుంబాల విద్యార్థులు మాత్రమే విద్యానభ్యసిస్తున్నారని.పాఠశాలలు మూత పడితే విద్యార్థులు విద్యకు దూరం అయ్యే పరిస్థితులు నెలకొంటాయని వివరించారు.ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధించబడుతుందనే భ్రమతో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపిస్తున్నారని.వెనుదిరిగి ఫీజుల భారంతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అర్హతగల ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ప్రభుత్వం రోజుకొక ఉత్తర్వులు జారీ చేసి.ఉపాధ్యాయులను రిపోర్టులకే పరిమితం చేయటంతో విద్యా బోధన కుంటుపడుతుందన్నారు.ఉపాధ్యాయుల బోధన పై ప్రభుత్వం దృష్టి పెట్టి. బాధ్యతపరంగా చర్యలు తీసుకుంటే బడుగు,బలహీన వర్గాలకు విద్య చేరువైతుందని.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమోతుందన్నారు.విద్యారంగం గురించి చర్చించడానికి విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని.ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు పడుతూ మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని



వెల్లడించారు.ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పిఆర్సీని అమలు చేయాలని.పెండింగ్లో ఉన్న డిఎలను వెంటనే చెల్లించాలని.317 జీవోతో నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో టిఎస్యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా గంగాధర్,టిఎస్యుటిఎఫ్ అన్నపురెడ్డిపల్లి మండల ప్రధాన కార్యదర్శి బి వీరు,ఉపాధ్యక్షురాలు కే రమాదేవి,సభ్యులు ఎం విజయకుమారి,బి శ్రీనివాసరావు తదితర సభ్యులు, పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి..

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 24:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు ఏరియా బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ ల వద్ద వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ మాట్లాడుతూ భారతదేశంలోని కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ చట్టం అమలు వల్ల ఎనిమిది గంటల పని విధానం, ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమం తదితర హక్కులకు భంగం వాటిల్లుతోందని, కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచి పెట్టే విధంగా కోడ్ లను రూపొందించారని అన్నారు. ఈ నల్ల చట్టాలను కార్మికు శ్రేయస్సు కోరే కార్మిక సంఘంగా ఆమోదించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వంతో చట్టాలను వెనక్కు తీసుకునే వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక వర్గాన్ని కలుపుకొని రాజీలేని పోరాటాన్ని నిర్వహిస్తామని అన్నారు.



ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ జి పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, నంబూరు శ్రీనివాసరావు, గోలి గంగాధర్ రావు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ దాట్ల సందీప్ పిట్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, గుప్పెనపల్లి శ్రీనివాసరావు, బి రవికుమార్, ఈసం శ్రీనివాస్ మరియు రాజేందర్, జానకి ప్రసాద్, రవిశంకర్ , సుధాకర్ మల్లయ్య,రమేష్ సింగ్, నాగుల సతీష్ , రవి,కందిమల్ల శ్రీనివాసరావు,శేఖర్ బాబు, మిట్టపల్లి వెంకటేశ్వర్లు, ఉడుత శివ, వలి,అభిలాష్ ,ఉపేందర్,మంద కోటేశ్వరరావు, రెడ్డి ,సురేష్, జలరపు రమేష్ ,పరమేశ్వరవు,కంది శంకర్ ,త్రినాథ్,బిమ్మ మైన్స్ మరియు సేఫ్టీ కమిటీ సభ్యులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## సీఎస్ఐ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**చండ్రుగొండ ప్రభాతవార్త:** మండలంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు మండలంలో గానుగపాడు గ్రామం సెంట్ పాల్ చర్చిల్లో సోమవారం రాత్రి పాస్టర్ రెవరెండ్ ఆండ్రోస్ ఆధ్వర్యంలో చర్చిలో కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినారు విశ్వాసులకు పాస్టర్ దేవుని రాకడ గుర్చి గుర్తు చేశారు అనంతరం చర్చి ఆవరణంలో ఆకాశం నుండి తాభూమి మీదకు వచ్చేలా ఫైర్ క్యాంప్ నిర్వహించినారు అనంతరం దేవుని పాటలతో డాన్సులు నృత్యాలు నిర్వహిస్తూ సంతోషంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో సంఘ పెద్దలు విశ్వాసులు మహిళలు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల క్రీడాకారులు...

**- పిడి రఘువరణ్, క్రీడాకారులను అభినందించిన స్పెషల్ ఆఫీసర్ ఎస్కే బురాన్**

**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలకు మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల క్రీడాకారులు ఎంపికైనట్లు ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్డిసి స్పెషల్ ఆఫీసర్ ఎస్కే బురాన్ తెలియజేశారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అండర్ 17 విభాగం సాఫ్ట్ బాల్ క్రీడలో క్రీడాకారులు జే ప్రజ్ఞాన్,బి హరీష్.హ్యాండ్ బాల్ క్రీడలో క్రీడాకారుడు టి విష్ణు.ఖో ఖో క్రీడలో క్రీడాకారుడు ఎ వీరభద్ర.అండర్ 19 విభాగం హ్యాండ్ బాల్ క్రీడలో క్రీడాకారుడు ఎం యశ్వంత్,వాలీ బాల్ క్రీడలో క్రీడాకారుడు టి సాయిరాం ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని.కళాశాల ఫిజికల్ డైరెక్టర్(పిడి) రఘువరణ్ అన్నారు.క్రీడాకారులను కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్కే బురాన్ అభినందించారు.చదువుతో పాటు క్రీడల్లో రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షి ంచారు.క్రీడాకారులను ప్రోత్స హించి.నైపుణ్యాలను అలవర్చిన పిడి రఘువరణ్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎటిపి శ్రీకాంత్,డిప్యూటీ వార్డెన్ మధు,అధ్యాపక బృందం ఉన్నారు.

## చండ్రుగొండలో నూతన గ్రంథాలయాన్ని నిర్మిస్తాం

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు**

**- పాత ప్రభుత్వాసుపత్రి స్థలాన్ని పరిశీలించిన చైర్మన్**

**- పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలాన్ని మంజూరు చేయాలని తహశీల్దార్‌ను కోరిన చైర్మన్**







**చండ్రుగొండ ప్రభాతవార్త:** చండ్రుగొండ మండలంలో త్వరలో నూతన గ్రంథాలయాన్ని నిర్మిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. సోమవారం చండ్రుగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకస్మికంగా సందర్శించి గ్రంథాలయం లోని రిజిస్టర్లను, రికార్డులను, పరిశీలించారు. గ్రంథాలయం పంచాయతీ కార్యాలయం కాంప్లెక్స్ భవనంలో శిథిల వ్యవస్థలో ఉండడాన్ని చూసి ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠకులు, విద్యార్థులు, కూర్చొని చదువుకునేందుకు వీలుగా లేకపోవడాన్ని చూసి వెంటనే చలించిపోయారు. ఇదే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ఫోన్ ద్వారా సంప్రదించి గ్రంథాలయానికి స్థలం కేటాయించాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గతంలోనే గ్రంథాలయం నిర్మాణానికి పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న పాత ప్రభుత్వాసుపత్రి స్థలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అధికారులతో మాట్లాడి స్థలాన్ని కేటాయిస్తామన్నారు. ఇదే విషయంపై చండ్రుగొండ తహశీల్దార్ బి సంధ్యారాణి నీ కలిసి గ్రంథాలయం కోసం స్థలం కేటాయించాలని కోరారు. అలాగే స్థలం దొరికే లోపు ప్రభుత్వ భవనాలు ఏమన్నా ఖాళీగా ఉంటే తమకు కేటాయించాలని కోరారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ చైర్మన్ తో కలిసి పలు బిల్డింగ్ లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ మధుబాబు, రెవిన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యల్లగొండ స్వామి

**ముదిగొండ ప్రభాతవార్త:**



వనం వారి కృష్ణాపురం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యల్లగొండ స్వామి పాల్గొని గ్రామ మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజాపాలన లో మహిళల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఇందిర పాల డైరీలు, వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబనను కల్పిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బత్తిని పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు దమ్మలపాటి సరస్వతి, ఏటుకూరి వెంకటయ్య, గుంపుల వర్ధన్, గ్రామ మహిళలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకించిన గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి

**- అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్ నందు మెమొరాండలు అందచేసిన నాయకులు**

**రుద్రంపూర్, నవంబర్ 24 ప్రభాతావార్త:**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఏఐటియుసి డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ నందు నిరసన తెలిపి మెమొరాండలు అందజేశారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక దిక్కున కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసే ట్రేడ్ యూనియన్ లని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుంది అని కేంద్ర ఈ పై మండిపడ్డారు. సింగరేణి సంస్థను మెల్లగా కేంద్ర ప్రభుత్వం ప్రవతేకరణకు వైపు తీసుకెళ్తుంది అని అన్నారు. కార్మికులు ను 12గంటల పనిని చేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్న బడా పెట్టుబడిదారులను పెంచి పోషిస్తుంది అని మోదీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నారని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని ముక్తకంఠంతో ఎఐటియుసి డిమాండ్ చేస్తూ అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ లో మెమొరాండలు అందజేశారు.ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని, కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. నాలుగు కోడ్లను వెంటనే రద్దు చేయకపోతే నిర్వదిక సమ్మెకు సైతం వెనుకాడబోమని యాజమాన్యాన్ని గుర్తింపు సంఘం యాజమాన్యాన్ని హెచ్చరించారూ ఈ కార్యక్రమం లో ఎఐటియుసి సహాయ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్,గుమ్మడి వీరయ్య,పిట్ కార్యదర్శులు హుమాయూన్,మధుకృష్ణ,కమల్, ఎం ఆర్ కే ప్రసాద్,సీనియర్ నాయకులు రాజపూడి సాంబమూర్తి,సురేందర్,మాచర్ల శ్రీనివాస్,జడల ప్రకాశ్,మురళి,భుక్య రమేష్,సాయి పవన్,బండి వెంకటరమణ, వినయ్, పడాల కృష్ణ, సుబ్రమణ్యం, అవినాష్, దీక్షి త్, మెయిన్,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.